RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 126 | బుధవారం, జూన్ 19, 2024 | పేజీలు : 4

## పీజీఈసెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్: తెలంగాణలో ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన పీజీఈసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూహెచ్‌లో ఉన్నత విద్యాశాఖ అధికారులు ఈ ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 20,626 మంది విద్యార్థులు రాయగా.. పరీక్ష నిర్వహించిన నాలుగు రోజుల్లోనే ఫలితాలు విడుదల చేయడం విశేషం.

## 'పిఎం కిసాన్' డబ్బులొచ్చేశాయ్!

న్యూఢిల్లీ: ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 17వ విడత అప్‌డేట్ — PM-KISAN యోజన యొక్క 17వ విడత డబ్బును ప్రధాన్ మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం విడుదల చేశారు, దీని కింద రూ. 2,000 బ్యాంక్ ఖాతాలోకి జమ చేయబడుతోంది. అర్హులైన రైతులు. వారణాసిలో జరిగిన కార్యక్రమంలో 9.26 కోట్ల మంది లబ్ధిదారులకు రూ. 20,000 కోట్లను ప్రధాని విడుదల చేశారు. పారా ఎక్స్‌టెన్షన్ వర్కర్‌గా పని చేసేందుకు కృషి సఖిలుగా శిక్షణ పొందిన 30,000 కంటే ఎక్కువ స్వయం సహాయక సంఘాలకు ప్రధాన మంత్రి సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. 3వ సారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత, ప్రధాన్ మంత్రి కిసాన్ నిధి యొక్క 17వ విడత విడుదలకు అనుమతిస్తూ తన మొదటి ఫైల్‌పై ప్రధాన్ మంత్రి సంతకం చేశారు. దీని వల్ల 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుంది మరియు జూన్ 10న సుమారు రూ. 20,000 కోట్లు పంపిణీ చేయబడుతుంది. కిసాన్ కళ్యాణ్‌కు మాది పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం. కాబట్టి బాధ్యతలు స్వీకరించిన మొదటి ఫైలు రైతు సంక్షేమానికి సంబంధించినది కావడం సముచితం.

ఈ సమయంలో రైతులు మరియు వ్యవసాయ రంగానికి మరింత కృషి చేయాలని కోరుకుంటున్నామని ప్రధాని మోదీ అన్నారు. వచ్చిన." ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్, 2019లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించినది, కొన్ని మినహాయింపులకు లోబడి, సాగు భూమితో



దేశవ్యాప్తంగా ఉన్న అన్ని భూస్వాముల రైతు కుటుంబాలకు ఆదాయ మద్దతును అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కింద, సంవత్సరానికి రూ. 6000 మొత్తాన్ని మూడు నెలవారీ వాయిదాలలో రూ. 2000 చొప్పున నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి విడుదల చేస్తారు.

## ఎన్డీయే కూటమిలో... అసంతృప్తి..

### మోదీ శిబిరంలోని నేతలు మాతో టచ్‌లో ఉన్నారు : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మెజారిటీ సాధించడంలో విఫలమైన మోదీ ప్రభుత్వంలోని ఎన్డీయే కూటమిలో ప్రస్తుతం అసంతృప్తి నెలకొందన్నారు. కూటమి తన మనుగడ కోసం కష్టపడుతోందని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మోదీ శిబిరంలోని కొందరు నేతలు తమతో టచ్‌లో ఉన్నారంటూ బాంబు పేల్చారు.

యూకే ఫైనాన్షియల్ టైమ్స్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రధాని మోదీ నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో తీవ్ర అసంతృప్తి ఉంది. ఆ శిబిరంలోని కొందరు నేతలు మాతో టచ్‌లో ఉన్నారు. ప్రస్తుతం కూటమి మనుగడ కోసం కష్టపడుతోంది. అది బలహీనంగా ఉండటంతో ఏ చిన్న సమస్య అయినా ప్రభుత్వాన్ని కూలదోయొచ్చు' అని వ్యాఖ్యానించారు.

ఇదిలా ఉండగా.. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సారి ఇతరులపై ఆధారపడిన విషయం తెలిసిందే. 2014 తర్వాత తొలిసారి బీజేపీ మేజిక్ ఫిగర్ 272 సీట్లను దాటలేక పోయింది. ఇటీవలే వెలువడిన



లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి సొంతంగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో మిత్రపక్షాలతో కలిసి ఎన్డీఏ 292 స్థానాలను కైవసం చేసుకుంది.

ఇదే సమయంలో ఇండియా కూటమి పార్టీలకు 230కి పైగా సీట్లు రావడం మోదీ దూకుడుకు అడ్డుకట్ట పడినట్లైంది. ఇక చేసేదేమీ లేక కూటమి నేతల మద్దతుతోనే మోదీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రాహుల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## నీట్ పై ఇడి ఎందుకు విచారణ చేయడంలేదు: వినోద్



హైదరాబాద్: తెలంగాణకు నీట్‌తో లాభమా, నష్టమా తేల్చాల్సిన అవసరం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉందని మాజీ ఎంపి వినోద్ కుమార్ తెలిపారు. ఈ అంశంపై నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల వారీగా నీట్ పరీక్ష నిర్వహించాలని తమిళనాడులో విద్యార్థులు ధర్నా చేస్తున్నారని, అదే బాటలో మన ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రశ్నపత్రం లీకేజ్ అంశంలో కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయని, నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై ఇడి ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి చాలా మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాస్తున్నారని, కానీ 15 శాతం మంది మాత్రమే ఆల్ ఇండియా కోటాకు పోతున్నారని వివరించారు. నీట్ పరీక్షలో సీటు వచ్చిన ఇతర రాష్ట్రాలకు మన పిల్లలు వెళ్లడం లేదన్నారు. తెలంగాణలో 25 మెడికల్ కాలేజీలు ఉన్నాయని, మరిన్ని మెడికల్ కాలేజీలు వచ్చే అవకాశం ఉందని వినోద్ తెలిపారు.

## జార్ఖండ్‌లో... ఎన్‌కౌంటర్

చైబస (జార్ఖండ్): జార్ఖండ్‌లోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలో సోమవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. టొంటో, గొలికెర ఏరియాలో ఈ సంఘటన జరిగింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురెదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా, మరో ఇద్దరు అరెస్ట్ అయ్యారని జార్ఖండ్ పోలీస్ అధికార ప్రతినిధి, ఐజి (ఆపరేషన్స్) అమోల్ వి హెూంకార్ వెల్లడించారు.

మృతుల్లో మహిళా మావోయిస్టు కూడా ఉందని చెప్పారు. మృతుల్లో ఒకరు జోనల్ కమాండర్ కాగా, మరొకరు సబ్‌జోనల్ కమాండర్, ఇంకొకరు ఏరియా కమాండర్, క్యాడర్ ఆఫ్ ది ఆర్గనైజేషన్ ఉన్నారని ఐజి పేర్కొన్నారు. అరెస్టయిన ఇద్దరిలో ఒకరు మహిళా మావోయిస్టు కాగా, మరొకరు ఆర్గనైజేషన్ ఏరియా కమాండర్ అని తెలిపారు. మావోయిస్టుల కోసం గాలిస్తుండగా, పొదల్లో దాగున్న వారు కాల్పులు ప్రారంభించారని, వారిని ఎదుర్కోడానికి పోలీస్‌లు జరిపిన కాల్పుల్లో నలుగురు మృతి చెందారని మరో పోలీస్ అధికారి చెప్పారు. సంఘటన స్థలం నుంచి రైఫిల్స్ స్వాధీనం చేసుకున్నారు. రెండు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్ నారాయణ్ పూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు, ఒక టాస్క్‌ఫోర్స్ జవాన్ మృతి చెందిన సంఘటన తెలిసిందే.

## ఉప ముఖ్యమంత్రి పవన్‌కు అమరావతి రైతుల ఘన స్వాగతం



డిప్యూటీ సీఎం గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి పవన్ కల్యాణ్ నేడు అమరావతికి వచ్చారు.. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు రాజధాని ప్రాంత రైతుల నుంచి ఘన స్వాగతం లభించింది. సీడ్ యాక్సెస్ రోడ్డు వద్దకు వాహనశ్రేణి చేరుకోగానే భారీ గజమాలతో పవన్‌ను సత్కరించారు. వెంకటపాలెం నుంచి మందడం వరకు దారి పొడవునా పూలు చల్లుతూ నీరాజనాలు పలికారు.
అనంతరం పవన్ వెలగపూడి సచివాలయం చేరుకోనున్నారు. అక్కడ తనకు కేటాయించిన ఛాంబర్‌ను డిప్యూటీ సీఎం పరిశీలించారు. ఇక . బుధవారం ఆయన ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## 'నీట్' వివాదంపై... సుప్రీం కోర్టు సీరియస్

**న్యూఢిల్లీ:** వైద్య విద్యా కోర్సు ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షల్లో అవకతవకలు, పేపర్ లీకేజీ జరిగాయన్న వార్తలున్నాయి. దీనిపై సుప్రీంకోర్టు మండిపడింది. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా... దానిని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. "న్యాయంగా వ్యవహరించాలి. తప్పు జరిగితే అంగీకరించాలి. ఫలానా చర్యలు తీసుకున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుంది" అని సుప్రీంకోర్టు, జాతీయ పరీక్ష మండలి (ఎన్ టిఏ)కు తెలిపింది. వైద్య విద్య ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు ఎంత కఠినంగా శ్రమిస్తారో మరచిపోకూడదని పేర్కొంది. ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన 'నీట్' పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ పై న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, ఎస్ విఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్




మంగళవారం విచారణ జరిపింది. సకాలంలో ఎన్ టిఏ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది.

## ఐటిఐలను ఆధునీకరిస్తాం : రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మల్లేపల్లి ఐటిఐలో ఏటిసీలకు శంకుస్థాపన చేశారు. ఐటిఐలను ప్రక్షాళన చేయాలన్నది తెలంగాణ ప్రభుత్వం నిర్ణయమన్నారు. అందులో భాగంగానే వాటిని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా(ఏటిసీలుగా) అప్ గ్రేడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగులున్నారు. వారి సమయాన్ని వృథా కానివ్వకూడదనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో " నేను ఇల్లు కట్టుకునే సమయంలో ఇంజనీర్ గ్రాడ్యుయేట్లు రూ. 15 వేలు లేక రూ. 20 వేలకే పనిచేస్తామన్నారు. అదే మేస్త్రీలు, నిర్మాణ రంగంలో అనుభవం ఉన్నవారిని అడిగితే రూ. 60 వేలు అడిగారు" అని వివరించారు. సర్టిఫికేట్లు జీవన స్థాయిని పెంచడం లేదని అప్పుడే అర్థమయిందన్నారు. చాలా మంది అందుకే గల్ఫ్ కు వెళుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల 65 ఐటిఐలను ఆధునీకరిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్‌డ్ అప్ గ్రేడ్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 307.96 కోట్లు కాగా, టిటిఎల్ వాటా రూ. 2016.25 కోట్లని వివరించారు. ఏటిసీల్లో శిక్షణ పొందిన వారికి టిటిఎల్ ఉద్యోగాలు కల్పిస్తుందని తెలిపారు.

## సంపాదకీయం

# తెలుగు భాషకు 'వేదం' సేవ...!

పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధమున భారత దేశమంతటా అన్ని భాషలలో నూతన వికాసానికి తెర లేచింది. పాశ్చాత్య నాగరికత, అంగ్ల విద్య ప్రభావాలు ప్రజల వేష భాషలపై అనూహ్య ప్రభావాలు చూపా యి. ఇందుకు తెలుగు భాష, ప్రజలకు మినహాయింపు ఏమీ లేకుండే. ఆ సంధి కాలంలో వేంకటరాయ శాస్త్రి ఆగమనము ఆంధ్ర వ్మాయమున క్రొత్త యుగానికి సూచిక అయింది. వేదం వెంకట రాయ శాస్త్రి అంటే ఒక ప్రాచీన పండితుడిని తప్ప, అయన గొప్పతనం గురించి, ఆయన తెలుగు భాషకు చేసిన అమూల్య, అపూర్వ సేవల గురించి, అయన చూపిన నూతన మార్గాల గురించి నేటి తరంలో చాలా మందికి తెలియదు. కనీసం శాస్త్రి ఏమి రచనలు చేశారో కూడా నేటి సాహిత్యాభిమానులకు తెలియదు. గద్య పద్య నాటక విమర్శకాది విషయములలో శాస్త్రి చూపిన మార్గములు అనేకాలు. నాటి కాలంలో శాస్త్రి గ్రంథములు విమర్శకు గురి అయినట్లు ఆధునికులలో ఎవ్వరి గ్రంథాలు కాలేదన్నది వాస్తవం. సుప్రసిద్ధ పండితుడు, కవి, విమర్శకుడు, నాటకకర్త అయిన వేదం వేంకటరాయ శాస్త్రి... వేంకట రమణశాస్త్రి, లక్ష్మమ్మ దంపతులకు డిసెంబర్ 21, 1853న చెన్నైలో జన్మించారు. 1886లో మద్రాసు క్రైస్తవ కళాశాలలో సంస్కృత పండిత పదవిని 25 సంవత్సరాలు సమర్ధ వంతంగా నిర్వహించారు. 1887లో బి.ఎ. పరీక్షలలో ఆంగ్లం, సంస్కృతం లలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడయ్యారు. పరవస్తు చిన్నయసూరికి సహపాఠులైన, సంస్కృతాంధ్రములలో గొప్ప పండితులు అయిన తండ్రి వేంకటరమణ శాస్త్రి ప్రభావం వేంకట రాయ శాస్త్రి పై పడింది. దాని ప్రభావం వ్యవహార భాషా సాంప్రదాయం అనుసరణకు ప్రేరణ అయింది. 1899లో తెలుగు భాషాభిమాని నాటక సమాజాన్ని స్థాపించారు. ఈ సంస్థలో వెంకటరాయ శాస్త్రి వ్రాసిన నాటకాలని ప్రదర్శించే వారు. ఆయన మూల నాటకాలలో 1897లో వ్రాసిన ప్రతాపరుద్రీయ నాటకం, 1901లో వ్రాసిన ఉషా నాటకం ప్రముఖమైనవి. అనేక సంస్కృత నాటకాలను తెనుగించారు. 1916లో సూర్యారాయాంధ్ర నిఘంటువుకు ప్రధాన సంపాదకుడుగా కొంతకాలం పనిచేశారు. అముక్త మాల్యద, శృంగార నైషధ తదితర వ్యాఖ్యలు శాస్త్రి పాండిత్యానికి నిలువుటద్దాలు. ఆముక్త మాల్యద వ్యాఖ్య శతాధిక వసంతాలను చూసింది. 24-6-1920 నాడు ప్రారంభించి 20-10-1920 నాటికి పూర్తి చేసినట్లు ఆయనే తన జీవిత చరిత్రలో సుస్పష్టంగా చెప్పు కున్నారు. ఆముక్తమాల్యద – సంజీవినీ వ్యాఖ్య, భోజ చరిత్రము, శ్రీకృష్ణ దేవరాయ, విజయము–నాటకము కథా సరిత్సాగరము పలు భాగాలు, దశకుమార చరితం, శతక వ్మాయ చరిత్ర – ప్రథమ సంపుటం, చరిత్ర రచన – ప్రథమ భాగం, తెనుగు లఘు వ్యాకరణము వ్యామోహము తదితరాలు అయన ప్రముఖ రచనలు. నాగానందం, బొబ్బిలి యుద్ధం, ఉత్తరరామ చరిత, ఆంధ్ర విక్రమోర్వశీయ, ప్రతాపరుద్రీయ, ఉషా నాటకము ప్రియదర్శికాది నాటకములు, అమర కావ్యం, ఆంధ్ర హితోపదేశము – చంపువు, శ్రీ శారదా కాంచిక, ఆంధ్ర బిల్హణీయము, విక్రమార్క చరిత్రము, కావ్యాలంకార చూడామణి, మేఘ సందేశం వ్యాఖ్యానం, ఉదయన చరిత్రము, భరతాభారత రూపక మర్యాదలు, తిక్కన సోమయాజి విజయము, ఆంధ్రవ్యాకరణ సర్వస్వ తత్త్వము, ఆంధ్ర భాషా సర్వస్వ నియమ కతిపయములు, ఆంధ్ర సాహిత్య దర్పణము, విమర్శ వినోదము, ఆంధ్ర ప్రసన్నరాఘవ విమర్శనము, తానాషా అక్కన్న మాదన్నలు, ఆంధ్ర రత్నావళీ నాటిక, సారంగధర చరిత్రము, పుష్పబాణ విలాసం, రసమంజరీ, కుమార సంభవము వ్యాఖ్య, ఉదయన చరిత్రము, పంచ తంత్రం, ఆంధ్ర దశకుమార చరిత్రము తదితర రచనలు గావించారు. 1920లో ఆంధ్ర మహా సభ చేత 'మహోపాధ్యాయ' బిరుదు పొందారు. 1922లో ద్వారక పీఠ శంకరభగవత్పాదులచేత 'సర్వ తంత్ర స్వతంత్ర', 'మహా మహోపాధ్యాయ', 'విద్యా దాన వ్రత మహోదధి' అనే సత్కారాలు పొందారు. 1927లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చేత 'కళా ప్రపూర్ణ' గౌరవంతో సన్మానించ బడ్డారు. 1958లో కుమార సంభవ ప్రబంధకర్త నన్నెచోడుని కవిత్వంపై వీరు రాసిన 'నన్నెచోడుని కవిత్వము' అనే విమర్శనా గ్రంథానికి 'ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి' బహుమతి లభించింది. వెంకటరాయ శాస్త్రి 1929, జూన్ 18న మద్రాసులో మరణించారు. నాటి కాలంలో శాస్త్రి గ్రంథములు విమర్శకు గురి అయినట్లు ఆధునికులలో ఎవ్వరి గ్రంథాలు కాలేదన్నది వాస్తవం. సుప్రసిద్ధ పండితుడు, కవి, విమర్శకుడు, నాటకకర్త అయిన వేదం వేంకటరాయ శాస్త్రి... వేంకట రమణశాస్త్రి, లక్ష్మమ్మ దంపతులకు డిసెంబర్ 21, 1853న చెన్నైలో జన్మించారు. 1886లో మద్రాసు క్రైస్తవ కళాశాలలో సంస్కృత పండిత పదవిని 25 సంవత్సరాలు సమర్ధ వంతంగా నిర్వహించారు. ఆముక్త మాల్యద వ్యాఖ్య శతాధిక వసంతాలను చూసింది. 24-6-1920 నాడు ప్రారంభించి 20-10-1920 నాటికి పూర్తి చేసినట్లు ఆయనే తన జీవిత చరిత్రలో సుస్పష్టంగా చెప్పు కున్నారు.

# పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధి మీరే

**- మీ కష్టాన్ని చూసి రాష్ట్ర అధ్యక్షునిగా కీలక బాధ్యతలిచ్చాం**

**- సీనియర్ల సూచనలు, జూనియర్ల మద్దతుతో పార్టీలో యువరక్తాన్ని చేర్చండి**

**-రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావుతో సీఎం చంద్రబాబు నాయుడు**



ప్రతిపక్షంలో ఉన్నపుడు ఐదేళ్లుగా పడిన కష్టం, పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి అతిపెద్ద బాధ్యత అప్పగించామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన పల్లా శ్రీనివాస్‌ను సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన నేపథ్యంలో ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. నారా చంద్రబాబు మాట్లాడుతూ.. నమ్మకంతో అతిపెద్ద బాధ్యత నీకు అప్పగించాం. సమర్థంగా నిర్వహించాలి. అధికారంలో ఉన్నపుడు ప్రతి కార్యకర్తను దగ్గర చేర్చుకోవాలి. ప్రతి ఒక్కరికీ తగు గౌరవం కల్పించాలి. ప్రత్యేకంగా యువతను పార్టీలోకి ఆహ్వానించాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల నుండి యువతను రాజకీయాల్లోకి స్వాగతించాలి. యువతతోనే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయి. జాతీయ అధ్యక్షునిగా పార్టీ పరంగా, ముఖ్యమంత్రిగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటాను. నిత్యం కార్యకర్తలతో అనుసంధానమై పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలి. పార్టీ పరంగా అన్ని రకాలుగా సంపూర్ణ మద్దతు ఇస్తాను. సీనియర్ల సూచనలు, జూనియర్లు, యువత మద్దతుతో పార్టీని మరింత బలోపేతం చేయాలి. వచ్చే నెల నుండి పార్టీ మెంబర్ షిప్ డ్రైవ్ కూడా పున:ప్రారంభించాలి. వీలైనంత త్వరగా నామినేటెడ్ పదవుల్లో పని చేసిన కార్యకర్తల్ని నియమించి గౌరవించాలి. అదే సమయంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి నాయకుడికీ తగిన గుర్తింపు ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూచించారు.అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. నాకంటే పెద్ద బాధ్యత మీపై ఉంచారని నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రతి క్షణం కార్యకర్త నుండి నాయకుల వరకు అందరికీ తోడుగా నిలవాలి. కొన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, నాయకులు స్తబ్దుగా ఉన్నారని, వారందరినీ యాక్టివేట్ చేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉందని అన్నారు. పార్టీ కార్యాలయంలో మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నామని, తద్వారా ప్రతి మంత్రి కూడా నెలలో ఒక రోజు కనీసం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండబోతున్నారని తెలిపారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి సముచిత న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ అధినాయకత్వం నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఏం కావాలన్నా అందించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని నారా లోకేశ్ తెలిపారు.పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడం కోసం అనునిత్యం కష్టబడతానని, సీనియర్ల సలహాలతో పార్టీకి యువరక్తం ఎక్కించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పల్లా శ్రీనివాస్ అన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేలా చొరవ తీసుకుంటానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనన్నారు. కష్టబడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

# జనసేన ఆచితూచి అడుగులు

**కాకినాడ, జూన్ :** ఆంధ్రప్రదేశ్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంలో జనసేన పార్టీ పోషించింది కీలక పాత్ర. ఇక ప్రభుత్వం నడపడంలోనూ దాన్ని కొనసాగించాలి. పొత్తులో ఉన్నంత మాత్రానా టీడీపీ నాయకత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి "డూ డూ బసవన్న" లాగా జనసేన తలూపడం శోభించదు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగేట్టు, ప్రభుత్వంపై అవసరం మేర ఒత్తిడి తీసుకురావాల్సి ఉంటుందిముఖ్యమంత్రి తర్వాత ఉపముఖ్యమంత్రిదే రెండో స్థానం అనుకుంటారు చాలామంది. అయితే రాజ్యాంగంలో ఉపముఖ్యమంత్రి పదవి గురించి ఏ ప్రస్తావనా లేదు. ఈ రాజకీయ పదవికి సంబంధించి చరిత్రను పరిగణనలోకి తీసుకుంటే, ఉపముఖ్యమంత్రికి అన్ని అధికారాలు ఇచ్చిన దాఖాలాలు ఏ రాష్ట్రంలోనూ లేవు. అంతకముందు జగన్ మంత్రివర్గంలో పని చేసిన ఉపముఖ్యమంత్రులు అయినా, తెలంగాణలో కేసీఆర్ మంత్రివర్గంలో పని చేసిన ఉప ముఖ్యమంత్రులైనా నెంబర్ 2 అంటే ఎవరైనా ఒప్పుకుంటారా? ఉపముఖ్యమంత్రి అంటే, ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రిలా వ్యవహరించాలి కానీ, ముఖ్యమంత్రి చెప్పింది చేయడానికే అనే పరిస్థితి తీసుకొచ్చారు. తనకు కేటాయించిన శాఖను నిర్వహించే మరే ఇతర మంత్రికి, ఉప ముఖ్యమంత్రికీ తేడా లేని స్థితిని తెచ్చిపెట్టారు. ఈ పరిస్థితిని పవన్ కళ్యాణ్ మార్చాలి! పరిపాలన నిర్ణయాల్లో సమాన బాధ్యత తీసుకోవాలి. 2019 నుంచి '24 వరకు పవన్ కళ్యాణ్ ఎక్కడికెళ్లినా... డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని ఊరువాడా ప్రచారం చేశారు. కూటమి మేనిఫెస్టో ప్రజాగళంలో కూడా "అన్నా / డొక్కా సీతమ్మ" క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని రాతపూర్వక హామీ ఇచ్చారు. కానీ, సీఎం చంద్రబాబు సంతకం చేసిన అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ జీవోలో డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ప్రస్తావనే లేదు! అయినా, డొక్కా సీతమ్మ క్యాంటీన్లు కూడా పెట్టాలని జనసేన నాయకులు ఒత్తిడి చేయకపోవడం... జనసేన రాజీ ధోరణికి అద్దం పడుతోంది.రాష్ట్ర మంత్రివర్గంలో కేవలం మూడు మంత్రి పదవులకే జనసేన పార్టీ ఒప్పుకోవడం పట్ల పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో అభిమానుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కామన్ పొలిటికల్ ప్రోగ్రాం (సీపీపీ)కి పట్టుబట్టకుండా జనసేన నాయకత్వం ఇదే విధంగా రాజీ పడుతూ పోతే, చివరికి తెలుగుదేశం తమ పార్టీని కబళిస్తుందని వారు భయపడుతున్నారు. టీడీపీకి జనసేన 'బీ టీం' అనే ముద్ర వేయించుకోవడానికి వారేమాత్రం ఇష్టపడటం లేదు. ఎందుకంటే, దేశ రాజకీయాలను గమనిస్తే, పాలక కూటముల్లోని ప్రధానపార్టీకి 'బీ టీం' అని ముద్ర వేసుకున్న ఏ పార్టీ భవిష్యత్తులో బతికి బట్టకట్టలేదుజనసేన ఇప్పుడు ధృతరాష్ట్ర కౌగిలిలో ఉందని మర్చిపోకూడదు. టీడీపీ వాళ్లు, జనసేన ఎదగొద్దు, పెరగొద్దనే గోడచాటున ఎత్తులు వేస్తారు. ఇటువంటి విషయాల్లో వారు సిద్ధహస్తులు కూడా! బీజేపీతో టీడీపీ ఇప్పటికే పలుమార్లు పొత్తుపెట్టుకుంది. అయినా, తెలుగు రాష్ట్రాల్లో బీజేపీని ఎదగనీయకుండా చేయడంలో తెలుగుదేశం విజయం సాధించింది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని తన ఉనికిని, ఆత్మగౌరవాన్ని వదులుకోకుండా జనసేన ఎదిగేందుకు ప్రయత్నించాలి. లేదంటే, ఆ ఖాళీలో వైఎస్సార్సీపీకి లేదా కాంగ్రెస్ కి రాజకీయ పునర్జన్మ లభిస్తుంది!! గోదావరి జిల్లాల్లో కాపులు, బీసీలు, దళితుల మధ్య తరతరాల వైరం ఉన్నా... దానిని పక్కనపెట్టి మూకుమ్మడిగా జనసేనకు మద్దతిచ్చారు. కానీ, పవన్ కళ్యాణ్ తాను చెప్పిన సామాజిక న్యాయం అనే సూత్రాన్ని పాటిస్తారా? లేదా? అనేది సందేహాత్మకంగా మారింది.జనసేన నుంచి గెలిచిన ఇద్దరు ఎంపీలు కాపులే. గెలిచిన 21 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది కాపులు, ముగ్గురు బీసీలు, ముగ్గురు ఎస్సీలు, ఇద్దరు ఎస్టీలు, ఒకరు క్షత్రియ, ఒకరు కమ్మ, ఇంకొకరు బ్రాహ్మణ సామాజికవర్గం వారు ఉన్నారు.ఎన్నికల్లో జనసేన పోషించిన పాత్ర చాలా పెద్దది. రాజమండ్రి జైలు ముందు, 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' పవన్ కళ్యాణ్ పొత్తు ప్రకటించి టీడీపీ కార్యకర్తల్లోనూ ఉత్సాహాన్ని నింపారు.

# కష్టాలు వింటూ... కన్నీళ్లు తుడుస్తూ

**- మీ వెంట నేనున్నానంటూ**

**"ప్రజాదర్బార్"లో లోకేష్ భరోసా**



**మంగళగిరి:** మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ కష్టాల్లో ప్రజలకు స్వాంతన కలిగిస్తోంది. ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రజలు ఎటువంటి ఆంక్షలు లేకుండా నేరుగా ఉండవల్లి నివాసానికి చేరుకుని యువనేతకు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. ప్రజలు చెబుతున్న సమస్యలను సావధానంగా వింటున్న యువనేత లోకేష్ వారందరికీ మనోధైర్యాన్నిస్తూ మీకు అండగా నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఆయాశాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివసించే ఉండవల్లి నివాసంలోనే లోకేష్ ఉంటున్నారు. సాధారణంగా సిఎం నివాసం వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఉంటుంది. గతంలో జగన్ నివాసం వద్ద అయితే దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డునే బ్లాక్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే చంద్రబాబు నివాసం వద్ద ప్రజలకు ఎటువంటి ఆంక్షలు లేవు. వందలమంది ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు ఉండవల్లి నివాసానికి విచ్చేసినప్పటికీ ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి లోకేష్ ప్రతిఒక్కరినీ కలుసుకుని వారి సమస్యలు వింటున్నారు. మంగళగిరి ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని ఎన్నికల సమయంలో చెప్పిన మాటను ప్రజాదర్బార్ ద్వారా నిరూపిస్తున్నారు. మంగళవారం ఉదయం కూడా పెద్దసంఖ్యలో ప్రజలు లోకేష్ ను కలుసుకుని తమ సమస్యలు చెప్పుకున్నారు.మంగళగిరికి చెందిన 70 ఏళ్ల గుండూరు వెంకట సుబ్బమ్మ తనకు పెన్షన్ వితంతు మంజూరు చేయించి ఆదుకోవాలని లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి సుందరయ్య నగర్ కు చెందిన బి.దుర్గా ప్రసాద్ తమకు ఇంటిపట్టా ఇప్పించడంతో పాటు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మంగళగిరి 19వ వార్డుకు చెందిన చిల్లపల్లి వీరమ్మ తల్లిలేని తన మనవడి చదువుకు ఆర్థికసాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలగించిన ఒంటరి మహిళ పెన్షన్ ను పునరుద్ధరించాలని మంగళగిరి 12వ వార్డుకు చెందిన టి.జయమణి కోరారు. చేనేత కార్మికురాలైన తనకు ఇంటి స్థలం మంజూరుచేయించి ఆదుకోవాలని మంగళగిరి కొప్పురావుకాలనీకి చెందిన గంజి లత నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మీ–సేవ వ్యవస్థపై ఆధారపడిన వారికి తగిన న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ మీ–సేవ సంస్థ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో నిరసన సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులపై నమోదు చేసిన 1600 కేసులను రద్దు చేయాలని ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయుష్మాన్ హెల్త్ క్లినిక్ లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయడంతో పాటు, 23శాతం వేతన సవరణ, 9 నెలల జీతాల పెండింగ్ వంటి సమస్యలను పరిష్కరించాలని ఏపీఎంసీఏ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. బీటెక్ చదివిన తన కుమారుడికి ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన వి.దుర్గామల్లేశ్వరి కోరారు. ఆయా సమస్యలను విన్న నారా లోకేష్..

# బాధితులకు భరోసా వారికి అండదండ

**- బద్వేలు ఆర్డిఓ ఆకుల వెంకటరమణ - రామబాణం లాంటి వ్యక్తి బద్వేలు ఆర్డిఓ**

**బద్వేలు:** బాధితులకు భరోసా వారికి అండదండగా నిలిచారు బద్వేలు ఆర్డిఓ ఆకుల వెంకటరమణ. బాధితులకు ఏ చిన్నపాటి సమస్య వచ్చిన భూముల సమస్యలు వచ్చిన వారికి ఆర్డిఓ అండగా ఉంటున్నారు బాధిత ప్రజలు ఆర్డీవోను కలిసి తమ సమస్యను చెప్పుకుంటున్నారు సమస్య పరిష్కార దిశగా ఆర్డిఓ చేస్తున్నారు దీంతో బాధితుల సమస్యలు చాలావరకు పరిష్కారం అవుతున్నాయి బాధితుల పక్షాన ఆర్డీవో ఆకుల వెంకటరమణ ఉండడం సంతోషించ తగ్గ విషయం గతంలో ఎప్పుడు కూడా ఇలా జరిగి ఉండేది కాదు ఇదే విషయాన్ని బాధితులు చెబుతున్నారు బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రస్తుతం పది మండలాలు ఉన్నాయి గత ఏడాది బద్వేల్ కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటయింది మొదటి ఆర్డీవో గా ఆకుల వెంకటరమణ రావడం జరిగింది బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాలు మైదుకూరు నియోజకవర్గం లోని మూడు మండలాలు బద్వేలు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్నాయి ఈ పది మండలాల్లో ఎక్కువగా భూముల సమస్యలు ఉన్నాయి ఇది అందరికీ తెలిసిన విషయమే ప్రభుత్వ భూముల కబ్జాలు ఇంటి స్థలాలు ఎప్పటినుంచో కబ్జాలకు గురవుతున్నాయి నకిలీ ఇంటి పట్టాలు ఎక్కువ శాతం ఉన్నాయి ఆకుల వెంకటరమణ ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వీటికి చాలావరకు చెక్ పెట్టారు ఆర్డీవో పేరు చెబితేనే చాలావరకు భూకబ్జా చేస్తున్న వారిలో తెలియని భయం ఏర్పడింది ఇది కూడా కాదనలేని సత్యం నకిలీ ఇంటి పట్టాల ద్వారా ఎంతోమంది బాధితులుగా మారారు గతంలో బాధితులు పోలీస్ స్టేషన్లో రెవెన్యూ కార్యాలయాల్లో ఫిర్యాదు చేసేవారు కానీ బాధితులకు సరైన న్యాయం జరిగేది కాదు ఇది కూడా అందరికీ తెలిసిందే గతంలో అన్ని విధాల అన్యాయం జరిగిన బాధితులు ఇప్పుడు నేరుగా ఆర్డిఓ ఆకుల వెంకటరమణ ను కలిసి వినతుల రూపంలో తమ బాధ చెప్పుకుంటున్నారు వీటిలో చాలావరకు పరిష్కారం అవుతున్నాయి

గతంలో బద్వేలు నియోజవర్గంతో పాటు మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారి మఠం మండలాలు రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండేవి బాధితులు తమ సమస్య ఆర్డీవో దృష్టికి రావాలంటే దాదాపు రెండు వందల కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వచ్చేది బాధితులు అనేక ఇబ్బందులకు గురయ్యేవారు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని చెప్పాలి బ్రిటిష్ కాలం నుంచి రాజంపేటలో రెవిన్యూ డివిజన్ కార్యాలయం ఉండేది గత ఏడాది మార్చి మూడో తేదీ బద్వేలు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటయింది మొట్టమొదటి ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన ఆకుల వెంకటరమణ ను అందరూ ప్రభుత్వ ఉద్యోగిగానే చూశారు కానీ ఆయన రామబాణం లాంటి వ్యక్తి అని తెలుసుకున్నాక ప్రజల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి రామబాణానికి తిరుగు ఉండదు అనే విషయం నిష్టుల సత్యం ఆకుల వెంకటరమణా కూడా రామబాణం లాంటి వారు బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో భూముల కబ్జాలు ప్రభుత్వ స్థలాలు కబ్జాయి చేయడం నకిలీ పట్టాలు తయారు చేయడం చాలా కాలంగా జరుగుతుంది ఇప్పటికీ కూడా నకిలీ పట్టాలు లేకపోలేదు ఈ విషయం రెవెన్యూ యంత్రాంగానికి కూడా బాగా తెలుసు ఆర్డీవో ఆకుల వెంకటరమణ నకిలీ పట్టాలపై ఉక్కు పాదం మోపినప్పుడు కొందరు రెవెన్యూ ఉద్యోగులు కూడా చిక్కారు వారిపై కూడా కేసులు నమోదు చేయించారు నకిలీ ఇంటి పట్టాల బారిన పడి ఎంతోమంది ఆర్థికంగా మానసికంగా దెబ్బ తిన్నారు

నకిలీ పట్టాలు అడ్డుపెట్టుకొని ఎంతోమందిని మోసం చేసిన వారిని ఎదుర్కోలేక బద్వేల్ లోనే దాదాపు 30 మంది వరకు ఆత్మహత్య చేసుకున్నారు అప్పట్లో ఈ విషయం సంచలనంగా మారింది వీరి విషయంలో సంబంధిత అధికారులు కూడా అంటి అంటున్నట్లు వ్యవహరించారు. అప్పట్లో బాధిత కుటుంబాలు బద్వేలు గోపవరం రెవెన్యూ కార్యాలయాల వద్ద ఆందోళన కూడా చేశారు అయినా ఫలితం లేకుండా పోయింది రెండు మూడు సంవత్సరాల క్రితం బద్వేలు గోపవరం మండలాల్లో నకిలీ ఇంటి పట్టాల గ్యాంగులు చెలరేగి పోయాయి నకిలీ ఇంటి పట్టాలు తయారుచేసే వారిలో దాదాపు 200 మంది ఉన్నట్లు సమాచారం ఈ విషయాన్ని కొందరు రెవెన్యూ అధికారులు ప్రైవేట్ సంభాషణలోనే చెబుతున్నారు బద్వేల్ మొట్టమొదటి ఆర్డీవో గా వచ్చిన ఆకుల వెంకటరమణ తీసుకున్న చర్యల వల్ల బాధితులు ప్రజలు ఆయనకు జేజేలు పలుకుతున్నారు తాను బాధ్యతలు తర్వాత బాధితులకు న్యాయం చేయడమే తన వీధిలో భాగమని ఆర్డీవో చెబుతుంటారు తాను ఎవరికి కూడా వ్యతిరేకం కాదని చట్ట పరిధిలోనే అన్ని చేస్తుంటానని చట్టాన్ని అతిక్రమించి ఏ పని చేయనని ఆయన అనడం విశేషం కడప జిల్లాకు పక్కనే ఉన్న ప్రకాశం జిల్లా మార్కాపురం వాసి బద్వేలు ఆర్డీవో ఆకుల వెంకటరమణ బద్వేలు మొదటి ఆర్డీవో గా ఆకుల వెంకటరమణ ఒక చరిత్ర సృష్టించారు

## బంగారం పేరిట బురిడీ - గ్యాంగ్ అరెస్టు

**రాచకొండ:** మార్కెట్ రేట్ కంటే తక్కువ రేటుకు బంగారం విక్రయిస్తామంటూ బురిడీ కొట్టిస్తున్న ముఠాను పట్టుకున్నామని రాచకొండ సీపీ తరుణ్ జోషి అన్నారు. బంగారు వ్యాపారం చేసే యజమనులను టార్గెట్ గా పెట్టుకొని మోసాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లోని కావలికి చెందిన రౌడీషీటర్ విజయ్ కుమార్ ఈ ముఠాను ఏర్పాటు చేశాడు. తెనాలి కి చెందిన సెంథిల్, కావలికి చెందిన సునీల్ గవాస్కర్, నెల్లూరుకు చెందిన సురేష్ లతో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. బోడుప్పల్కు చెందిన వ్యాపారవేత్త ఇచ్చిన ఫిర్యాదుతో ఈ ముఠా మోసాలు వెలుగులోకి వచ్చాయి. దిలీప్ అనే వ్యాపారవేత్త తన స్నేహితుడితో కలిసి బెంగుళూరు వెళ్ళాడు. బెంగుళూరులో విజయ్కుమార్, హరీష లను కలిశారు. అక్కడ దిలీప్ విజయ్ కు ఆరు లక్షల రూపాయలు చెల్లించడంతో 81 గ్రాముల బంగారం అందజేసాడు విజయ్. మిగిలిన 20 గ్రాముల బంగారాన్ని బోడుప్పల్ కు వచ్చి ఇచ్చాడు హరీష్. వారు ఇచ్చిన బంగారం అసలుది కావడంతో వారిని నమ్మిన దిలీప్, ఆ నమ్మకంతో రెండు కిలోల బంగారం కావాలని అడుగుతాడు. 20 లక్షల రూపాయలు అడ్వాన్స్ ఇచ్చాడు. సుమారు కోటి రూపాయలకు పైగా నగదును విజయ్ కు ఇచ్చాడు. కాని ఎంతకి బంగారం ఇవ్వలేదు, అనుమానం వచ్చి పోలీసులను వ్యాపార వేత్త దిలీప్ ఆశ్రయించాడు. విచారణలో నకిలీ నోట్ల దందాతో పాటు నకిలీ బంగారం బిస్కెట్లు వ్యవహారం తెలిసింది. డీల్ కుదుర్చుకునే సమయంలో ఏదైనా తేడా వస్తే ఈ గ్రూప్ కి చెందిన వ్యక్తే కానిస్టేబుల్ గా వస్తాడు. వీళ్ళని బెదిరించినట్లుగా నటించి మొత్తం తీసుకొని వెళ్తాడు. నిందితుల దగ్గరి నుంచి ఐదు కిలోల నకిలీ బంగారం బిస్కెట్లు, సుమారు 6.8 కోట్ల రూపాయల నకిలీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

## చినిగిన టెంట్లు వేసి మైనార్టీల పట్ల కార్పొరేషన్ అధికారుల వివక్షత జామామసీద్. అధ్యక్షుడు. అబ్దుల్, రషాద్

**గోదావరిఖని:** ప్రతి సంవత్సరం ఎప్పటిలాగే బక్రీద్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ తరఫున నమాజ్ కొరకు టెంట్స్, మాట్స్ ,సౌండ్స్,చైర్స్, వాటర్,టేబుల్స్ ఏర్పాటు చేస్తారు, ఈసారి బక్రీద్ మున్సిపల్ అధికారులు నివక్షత చూపారని.జామామసీద్. అధ్యక్షుడు. అబ్దుల్ రహీన్. ప్రధాన కార్యదర్శి. తాజోద్దీన్. ఆరోపించారు, .మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుంది కానీ ఈ సంవత్సరం ఇద్దరి అధికారుల అనాలోచిత ముందుచూపు లేని అవగాహన లేని పైశాచిక ఆనందం పొందే ఈ అధికారుల తప్పిదం వల్ల రాముల మున్సిపల్ కార్పొరేషన్. ప్రతి ఏడాది బక్రీద్. రంజాన్ . సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, అన్ని ఏర్పాట్లు చేస్తారు, టెంట్లు.సౌండ్ కుర్చీలు. మంచినీటిని ఏర్పాటు చేస్తారు. ఈసారి బక్రీద్ సందర్భంగా ఎలాంటి ఏర్పాటు చేయకుండా చిరిగిన. కార్పొరేట్లు. ఏర్పాటు చేశారని వారు ఆరోపించారు. ప్రతి సంవత్సరం. మున్సిపల్ కార్పొరేషన్ నుండి 15 లక్షల. జనరల్ ఫండ్ ద్వార కేటాయించే ఈ ఫండ్ 9 లక్షలకు కుదించారు. మరియు లేటుగా టెండర్ పెట్టడం వల్లా, ఒకే రోజులో ఇన్ని చోట్ల టెంట్స్ వేయలేక పోయారు, సమాజ్ చదువుతున్న సమయంలో టెంట్లను వేయడం. చిరిగిపోయిన టెంట్ల వల్ల వేడికి తక్కువ లేక పోయారని, ప్రార్థన మందిరం వద్ద మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించలేకపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ టైంట్లు వేయడం, చాలా చోట్ల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లా నమాజ్ జరుగుతుంటే టెంట్లు వేయడం కోసమెరుపు,చినిగి పోయిన టెంట్లు వేసి మైనార్టీల పట్ల వివక్షత చూపించారు కావున ఇది మా మైనార్టీల తరఫున ఖండిస్తున్నాము, దీనికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి మరియు ఇంకొకసారి పునరావృతం కాకుండా చూడగలరని వారు మున్సిపల్ అధికారులను కోరారు.

## రామగిరి మండలంలో మరొక ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**కమాన్ పూర్:** రామగిరి మండలంలో మరొక ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని బిజెపి రామగిరి మండల శాఖ అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతము రామగిరి మండలంలో ఒకే ఒక ఆధార్ సెంటర్ ఉన్నది. రామగిరి మండలం జనాబాలో, విస్తీర్ణం లో చాలా పెద్దది. రామగిరి మండల ప్రజలు ఆధార్ అప్డేట్, మార్పులు చేర్పులు మరియు మొబైల్ నెంబర్ లింక్ వంటి పనులు చేసుకోవడానికి ఆధార్ సెంటర్ కి వెళితే అక్కడ లైన్ లో నిలబడాల్సి వస్తుంది. ఒక్కోసారి టోకెన్ తీసుకొని ఒకటి రెండు రోజులు వేచి చూడాల్సి వస్తుంది. అత్యవసరం ఉన్న వారు మంథని, కమాన్పూర్, గోదావరిఖని కి కూడా వెళ్తున్నారు. దీనివల్ల వృద్ధులు, నిరక్షరాస్యులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున రామగిరి మండలంలో అదనంగా ఒకటి లేదా రెండు ఆధార్ సెంటర్ లను మరియు మీ సేవ కేంద్రాలని కూడా ఏర్పాటు చేయవలసిందిగా రామగిరి మండల తహశీల్దార్ ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో నీహారిక , బిజేపి రామగిరి మండల అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్, సెంటీనరీ కాలనీ పట్టణ అధ్యక్షులు తీగల శ్రీధర్, సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్, కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రంలో బోటు దగ్ధం - మత్స్యకారులు సురక్షితం

**విశాఖపట్నం:** విశాఖపట్నం సముద్రంలో వేటకు వెళ్లిన బోటు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ సంఘటన అర్ధరాత్రి తర్వాత జరిగింది. విశాఖ దక్షిణం వైపు 28 నాటికన్ మైళ్ళ దూరంలో బోటులో వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు సురక్షితంగా బయటపడి, స్థానిక ఫిషింగ్ హార్బర్ కు చేరుకున్నారు. ప్రమాదం నుండి వారిలో వాసుపల్లి రాజు, వాసుపల్లి అప్పన్న, వాచుపల్లి దాసీలు, వాసుపల్లి అప్పారావు, గనగళ్ల ఎరికొండు, మైలపల్లి ఎర్రయ్య, కనగళ్ల పోలిరాజు ఉన్నారు. బోటు దగ్ధం కావడంవల్ల దాని యజమానికి 30 లక్షలు మేర నష్టం కలిగింది.సంఘటనలో నష్టపోయిన బోటు యజమానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం అందివ్వాలని కోరుతున్నారు.

# యాంత్రిక జీవితంలో విహారయాత్రలు!



డిజిటల్ యుగపు భూకుగ్రామంలో ఆధునిక వేగవంతమైన ఉరుకుల పరుగుల జీవితం, ఎవ్వరికీ ప్రశాంతత లేదు, విరామం దొరకట్లేదు, అంతు కనిపించడం లేదు, ఫలితం సంతృప్తిని ఇవ్వడం లేదు. జీవితాలు యంత్ర సమానం అయ్యాయి. ఉల్లాస క్షణాలు, అమితానంద దృశ్యాలు కరువయ్యాయి. సంతోషంగా కుటుంబ సభ్యులతో గడిపే ఘడియలు కొన్ని క్షణాలైన బహు అరుదైనాయి. నవ్య నాగరికతలో అమ్మ నాన్నలు ఉద్యోగులుగా, జీవనోపాధిలో తలమునకలయిన పెద్దలుగా, పిల్లలు విద్యార్జనలో బిజీగా ఉండడంతో ఇంట్లో అందరూ కలిసి ఆప్యాయంగా మాట్లాడుకోవడం, ఆటపాటల ఆనందసాగరంలో మునిగితేలడం అసాధ్యమైపోతున్నది. మన యాంత్రిక జీవితాల్లో కొంత ఉపశమనం, ఆరోగ్య పరిరక్షణ వెతుక్కుంటూ ఉల్లాసం కోసం విహార యాత్రలు, ప్రర్యాటక క్షేత్ర దర్శనాలు, విజ్ఞాన వివేకాలను మెరుగుపరుచుకోవడాన్కి విజ్ఞాన యాత్రలు లాంటివి ఎంతగానో ఉపయోగపడతాయని మనకు తెలుసు.

పిక్నిక్ లేదా విహార యాత్రల్లో సహజ ప్రకృతితో మమేకమవుతూ, హరిత దుప్పట్ల మీద కుటుంబ సభ్యులు భోజనాలు చేస్తూ ఆనంద క్షణాలు ఆస్వాదించడం ఓ అద్భుత అవకాశం. దైనందిన జీవన పయనంలోంచి స్వల్ప విరామం తీసుకొని, మానసిక ఉల్లాసం పొందడానికి బంధువులు, స్నేహితులతో విహార యాత్రలు చేయాలనే అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రతి ఏట 18 జూన్న 'అంతర్జాతీయ విహారయాత్రల దినం (ఇంటర్నేషనల్ పిక్నిక్ డే)' పాటించుట జరుగుతున్నది. 1800 మధ్య కాలంలో ఫ్రెంచ్ విప్లవ సమయాన విహారయాత్రల ఆలోచనలు ప్రారంభమైనాయి. 20 జూన్ 2009న లిస్బన్, పోర్చుగల్లో 22,000 మందితో నిర్వహించిన అతి పెద్ద విహారయాత్ర 'గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో కూడా చోటు దక్కించుకుంది. అంతర్జాతీయ విహారయాత్రల దినం రోజున విద్యాలయాలు, కుటుంబాలు విహార యాత్రలు నిర్వహించుట జరుగుతుంది. పలు తినుబండారాలు, శీతలపానీయాలు, స్వీట్లు, పండ్లు, కేక్లు, సాండ్విచ్చెస్ లాంటి అనేక రకాల ఆహార పదార్థాలతో పాటు క్రీడా వస్తువులు వెంట తీసుకొని విహారయాత్రలకు వెళతారు. ప్రతి ఒక్కరు ప్రకృతి సౌందర్యాలను ఆస్వాదిస్తూ, తమ వయసును మరిచి, పిల్లలుగా మారిపోతూ, సాంస్కృతిక కార్యక్రమాలతో అమితానందాన్ని పొందుతూ, మానసిక ఉల్లాసాన్ని పొందుటకు, మనసు తేలిక పరుచుకునేందుకు విహారయాత్రలు ఉపయోగపడతాయి. విహారయాత్రలతో పిల్లలకు ప్రకృతి అందాలు అనుభవించే అద్భుత అరుదైన అవకాశం దొరుకుతుంది. విహారయాత్రలు పిల్లలకు విజ్ఞానయాత్రలుగా కూడా ఉపయోగపడతాయి. జూన్ 3వ వారంలో వాతావరణం కూడా అహ్లాదకరంగా, ఆకర్షణీయంగా విహారయాత్రలకు అనుకూలంగా ఉంటుంది. విహారయాత్రల నిర్వహణ ద్వారా పిల్లలకు, తల్లితండ్రులకు, తాత బామ్మలకు మధ్య చక్కటి ప్రేమానుబంధాలు ఏర్పడతాయి. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో ఆగష్టు మ్మొదటి సోమవారం సెలవు దినంగా 'పిక్నిక్ డే' నిర్వహించుట జరుగుతుంది. జీవితాలను పరిపూర్ణంగా ఆస్వాదించడానికి, శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడే విహారయాత్రల వంటి అన్ని రకాల కార్యక్రమాలను నిర్వహించుకొనుటకు అందరు ముందుకు రావాలని, యాంత్రిక జీవితంలోంచి బయటపడి అపురూప ఆనంద క్షణాలను అనుభవించే అద్భుత అవకాశాలను జారవిడుచుకోవద్దని మనవి. ధనార్జన మాత్రమే ఆనందాన్ని ఇవ్వదని, ఆనందించలేని జీవితం నిరర్థకమని తెలుసుకుందాం. ఆనందమయ జీవన విధానంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలుసుకుందాం. ఆనందమే ఆరోగ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమని నమ్మదాం. కనీసం వానాకాలంలో అయినా వన భోజనాలు, దర్శనీయ క్షేత్రాలకు ప్రణాళికలు వేద్దాం, సాకారం చేసుకుందాం.

# మత్స్యకార మహిళలకేది భరోసా.....?



రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 14వ తేదీ నుండి సముద్రంలో చేపల వేటపై నిషేధం తొలగిపోయింది. దీంతో తీర ప్రాంతానికి మళ్లీ కళ వచ్చింది. లక్షలాదిమంది మత్స్యకారులు చేపల వేటలో నిమగమైనారు. 2022 నాటి మత్స్యశాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో సుమారుగా 8.75 లక్షల మత్స్యకారులు ఉన్నారు. వీరిలో 4.13 లక్షల మంది మహిళలు. అంటే, దాదాపుగా 47 శాతం! రాష్ట్ర జీఎస్డిపిలో మత్స్యకార రంగం వాటా 6.01 శాతం! దీనిలో మహిళల శ్రమ వాటా గణనీయంగా ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సముద్రం మీద వేటను మినహాయిస్తే, ఆ తరువాత అన్ని దశల్లోనూ మత్స్యకార మహిళల ఈ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే వీరి ప్రమేయం లేకుండా మత్స్య సంపద వినియోగదారుల వద్దకు చేరే అవకాశమే లేదు. అయితే, ప్రభుత్వం నుండి వీరికి ఎటువంటి మద్దతు లభించడం లేదు. చేపల వేట అనగానే పురుషులకే పరిమితమైన రంగంగా చూడటం అలవాటు కావడంతో ఇక్కడ మహిళలు పెద్ద ఎత్తున చేస్తున్న శ్రమకు ఎటువంటి గుర్తింపు లభించడం లేదు. 2011 లెక్కల ప్రకారం 12,747 మోటరైజ్డ్, 1771 మెకనైజ్డ్, 14,677 సాంద్రాయ బోట్లు రాష్ట్రంలో ఉండేవి. గడిచిన పదేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన విధానాల కారణంగా మత్స్యకారుల జీవన విధానంలో గణనీయమైన మార్పులు వచ్చాయి. సాంప్రదాయ, మోటరైజ్డ్ బోట్ల సంఖ్య భారీగా తగ్గింది. వాటి స్థానంలో మెకనైజ్డ్ బోట్లు పెరిగాయి. వెజెల్స్ అత్యంత ఆధునిక నౌకలు చేపల వేటకు అందుబాటులోకి వచ్చాయి. కార్పొరేట్లు రంగ ప్రవేశం చేస్తున్నారు. తరతరాలుగా జీవనోపాధిగా ఉన్న చేపల వేట మత్స్య పరిశ్రమగా మారింది. స్వేచ్ఛా జీవులను వేతన జీవులుగా మార్చేసింది. ఈ మార్పుల ప్రభావం మత్స్యకార కుటుంబాల్లోని మహిళలపైనా పడుతోంది. గతంలో ఇష్టమున్న వారే పని చేసేవారు. ఇప్పుడు ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా పని చేయాల్సి వస్తోంది. గతంతో పోలిస్తే చాకిరి పెరిగింది. దానికి తగ్గ ప్రతిఫలం సంగతి అలా ఉంచితే, పని ప్రదేశాల్లో రక్షణ, మౌలిక వసతులు దాదాపు శూన్యం. ప్రభుత్వ పథకాలు వీరి దాకా రావు! 'రోల్ ఆఫ్ ఉమెన్ ఇన్ స్మాల్ స్కేల్ ఫిషరీస్ ఆఫ్ ది బే ఆఫ్ బెంగాల్' పేరిట 1980 సంవత్సరంలో స్వీడిష్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ అథారిటీ, ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆఫ్ ది యునైటెడ్ నేషన్స్ సంస్థలు ఒక పుస్తకాన్ని ప్రచురించాయి. ఈ పుస్తకంలో 1970వ దశకంలో రాష్ట్రంలోని మత్స్యకార మహిళల స్థితి గతుల గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి కొన్ని అంశాలు పేర్కొన్నారు. 'మత్స్యకార మహిళలు నిరక్షరాస్యులు (ఇప్పటికీ అధిక శాతం మందిది అదే స్థితి). సముద్రంపై వేటకు వెళ్లకపోయినప్పటికీ, అనంతర కార్యక్రమాల్లో వీరిది కీలక పాత్ర. చేపలను ఎండబెట్టడం, క్యూరింగ్ చేయడం, మార్కెటింగ్, వలలు తయారు చేయడం వంటి రంగాల్లో మత్స్యకార మహిళలు నిమగమయ్యారు. ఇప్పుడప్పుడే ఏర్పాటవుతున్న రొయ్యల పెంపకంలో భాగస్వాములవుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకార మహిళలు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. వీటికి శ్రీకాకుళంలోని కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆర్థిక సహాయం చేస్తోంది. పని ప్రదేశాల్లో మహిళలకు అవసరమైన మౌలిక వసతులను కూడా ఈ సంఘాలే చూస్తున్నాయి. విశాఖపట్నంలోనూ ఈ తరహా సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నారు' అని పేర్కొన్నారు. 1978లో మత్స్యశాఖ ముగ్గురు మహిళా ఇన్స్పెక్టర్లను నియమించిందని, వీరు తీర ప్రాంతానికి సంబంధించి ఎనిమిది జిల్లాల్లో పర్యటించి మత్స్యకార మహిళల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తారని, సాంఘిక సంక్షేమశాఖ నుండి ఒక అధికారి కూడా ఇదే పని చేసేవారని పుస్తకంలో పేర్కొన్నారు. సహకార సంఘాలను 1970వ దశకంలోనే ఏర్పాటు చేసుకున్న శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యకార మహిళలు ఇప్పుడు పని ప్రదేశాల్లో కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. రెండు నెలల క్రితం ఈ ప్రాంతంలో పర్యటించిన జాతీయ మీడియా ప్రతినిధులతో వారు మాట్లాడుతూ ఎన్ని సార్లు విజ్ఞప్తులు చేసినా తమకు ప్రత్యేకంగా మరుగు దొడ్లను ఏర్పాటు చేయడం లేదని చెప్పారు. తాము మగవారితో సమానంగా పని చేస్తున్నామని అయినా, అన్ని చోట్లా వివక్ష చూపుతున్నారని అన్నారు. ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే స్థితి. మత్స్యకార మహిళల్లో అధిక శాతం ఇప్పటికీ నిరక్షరాస్యులుగానే ఉన్నారు. పౌష్టికాహార లోపం కారణంగా అనేక అరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. పురుషులు తరుచుగా సముద్రంపై వేటకు పోతుండటంతో పిల్లల పెంపకం, కుటుంబ నిర్వహణ భారం వీరిదే! అయినప్పటికీ మత్స్య పరిశ్రమ పురోగతిలో వీరిది అత్యంత ముఖ్యమైన పాత్ర. వేలం నిర్వహించడం, చేపలను ప్రాసెస్ చేయడం, రిటైల్ వ్యాపారం, ఎండు చేపల తయారీ-విక్రయం, వలల్లో మిగిలిన వ్యర్థాలను సేకరించి కోళ్ల పరిశ్రమకు ఆహారాన్ని తయారు చేయడం వంటి పనుల్లో వీరు పెద్ద సంఖ్యలో నిమగమైనారు. మార్కెట్లలోకి వీరికి నేరుగా ప్రవేశం దొరకకపోవడంతో అనివార్యంగా మధ్యవర్తుల మీద ఆధారపడక తప్పడం లేదు. ఎంత శ్రమ చేసినా, ఆదాయం చాలకపోవడంతో ఆర్థిక అవసరాల కోసం పెద్ద ఎత్తున అప్పులు చేస్తున్నారు. పలువురు 'కాల్ మనీ' బారిన పడుతున్నారు. 2015 లోనే మత్స్యకార పల్లెల్లో ఈ తరహా సంఘటనలు 60 శాతం పెరిగినట్లు అధికారులు గుర్తించారు. అయితే, ప్రత్యామ్నాయ చర్యలు మాత్రం శూన్యం! బోట్ల నుండి సమీప మార్కెట్ ప్రాంతాలకు చేపలను తల మీద పెట్టుకొని మోసుకుంటూ తీసుకుపోతారు. ఇది వారి శరీరంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. పెద్ద సంఖ్యలో మత్స్యకార మహిళలు చిన్న వయసులోనే వెన్ను నొప్పి బారిన పడుతున్నారు. జ్వరం, కలరా, అతిసార వంటివి వీరికి అతి సాధారణ విషయాలు. సముద్రం మీద వెళ్లిన మగవారు గల్లంతు కావడం సహజమే! వీరిలో కొందరు క్షేమంగా ఇళ్లకు తిరిగివస్తారు. మరికొందరు సంవత్సరాలు గడిచినా తిరిగి రారు. వారి మృత దేహాలు కూడా దొరకవు. అటవంటి వారి జీవిత భాగస్వాములను మత్స్యకార సమాజం వితంతువులుగా పరిగణిస్తుంది. ప్రభుత్వం నుండి మాత్రం వారికి ఎటువంటి సాయం లభించదు. కారణం, ఎవిడెన్స్ చట్టంలోని సెక్షన్ 108 ప్రకారం కనీసం ఏడు సంవత్సరాల సమయం కావాలి! దీంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. ఇక నిరక్షరాస్యత కారణంగా ప్రభుత్వ పథకాల గురించిన సమాచారం వారికి తెలిసింది నామమాత్రమే. ఇటీవల విశాఖపట్నం, తూర్పు గోదావరిలో నిర్వహించిన ఒక సర్వేలో పి.ఎం మత్స్య సంపద యోజన వంటి కేంద్ర పథకాలు 25 శాతం మందికి కూడా తెలియవని, తెలిసిన వారిలో సగం మంది కూడా వాటిని వినియోగించుకోలేక పోయారని తేలింది. వైఎస్ఆర్ మత్స్యకార నేస్తం, వైఎస్ఆర్ మత్స్యకార భరోసా వంటి పథకాల గురించి 95 శాతం మందికి పైగా తెలిసినప్పటికీ వినియోగించుకున్నది మాత్రం 55 శాతం లోపే!

మత్స్యకార మహిళల్లో అక్షరాస్యతను పెంచాలి. ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి అసవరమైన చర్యలు తీసుకోవాలి. వైద్య సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు, పౌష్టికాహారాన్ని అందచేయాలి. చేపల వ్యాపారంలో మధ్యవర్తులను నిర్మూలించాలి. మత్స్యకార మహిళలకు నేరుగా మార్కెట్లలోకి ప్రవేశం కల్పించాలి. మహిళల నేతృత్వంలో సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి. ఆ సంఘాలు నిలదొక్కుకునేందుకు అవసరమైన ఆర్థిక సహకారాలను అందించాలి. మత్స్య రంగంలో పెరుగుతున్న సాంకేతికతపై ప్రత్యేకంగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. కోల్డ్ స్టోరేజిలు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వ పథకాలు పొందడానికి వీలుగా అవసరమైన గుర్తింపు కార్డులు ఇవ్వాలి. పథకాలపై అవగాహనను పెంపొందించాలి. పని ప్రదేశాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంతో పాటు, లైంగిక వేధింపుల నిరోధానికి కఠిన చర్యలు తీసుకోవాలి. మత్స్యకార మహిళలను దృష్టిలో ఉంచుకుని వారి బాగోగులను పర్యవేక్షించేందుకు అవసరమైన అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

# ఖలిస్థానీ వేర్పాటువాది పన్నూ హత్య కుట్ర కేసు...




ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర కేసులో మరో కీలక పరిణామం జరిగింది. ఈ కేసులో భారత్ కు చెందిన నిఖిల్ గుప్తా అరెస్టయి చెక్ రిపబ్లిక్ జైళ్లో ఉన్నాడు.కాగా.. నిఖిల్ గుప్తాను అమెరికాకు అప్పగించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. సోమవారం నిఖిల్ ను న్యూయార్క్ ఫెడరల్ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు వార్తలు వచ్చాయి. తమదేశంలోనే పన్నూ హత్యకు కుట్ర జరిగిందని అమెరికా పేర్కొంది. ఆ ప్రయత్నాన్ని విఫలం చేసినట్లు వెల్లడించింది. భారతప్రభుత్వ ఉద్యోగితో కలిసి పన్నూని హత్య చేసేందుకు నిఖిల్ సుపారీ ఇచ్చారని అమెరికా పేర్కొంది. గతేడాది జూన్ 30న విహారయాత్రకోసం చెక్ రిపబ్లిక్ వెళ్లిన తనను ఎయిర్ పోర్టులో చేశారని గుప్తా ఓ పిటిషన్ లో పేర్కొన్నారు. మరోవైపు, అమెరికా సూచనల మేరకే తాముగుప్తాను అరెస్టు చేసినట్లు చెక్ రిపబ్లిక్ అధికారులు తెలిపారు. పన్నూ హత్య కుట్ర కేసులో తమ పాత్ర ఏమీ లేదని ఇప్పటికే భారత్ స్పష్టం చేసింది. తనకు కూడా ఎలాంటి సంబంధం లేదని నిఖిల్ గుప్తా కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనని అనవసరంగా ఈ కేసులో ఇరికిస్తున్నారని ఆరోపించారు. అమెరికా ఒత్తిడి మేరకు చెక్ రిపబ్లిక్ అధికారులు తప్పుడు న్యాయ సలహాలతో తనని మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తమ లాయర్ రోహిణి మూసా ద్వారా కోర్టుకు వెల్లడించారు.

## నీట్ స్కామ్ అనడానికి గుజరాత్ ఎఫ్ఐఆర్ నిదర్శనం



చెన్నై : ప్రతిభకు కొలమానంగా ఉండాల్సిప నీట్ పరీక్ష సమాజంలో ప్రజలందరిపై ప్రభావం చూపే స్కామ్‌కు వేదికని పదేపదే రుజువైందని తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షులు ఎంకె స్టాలిన్ విమర్శించారు. నీట్ అక్రమాల్లో అనేకమంది ఉపాధ్యాయులు, కోచింగ్ సెంటర్ల ప్రమేయం ఉందని గుజరాత్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఈ పరీక్షలో జరగాల్సిన 'తక్షణావసరమైన వ్యవస్థాగత మార్పుల'ను ప్రస్తావిస్తుందని తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'విద్యార్థులకు, సామాజిక న్యాయానికి, పేదలకు వ్యతిరేకమైన నీట్ వ్యవస్థను రక్షించడాన్ని కేంద్ర ప్రభుత్వం ఇకనైనా ఆపాలి' అని డిమాండ్ చేశారు. నీట్ చుట్టూ కొనసాగుతున్న వివాదాలు ప్రాథమికంగా ఉన్న అసమాన స్వభావాన్ని ఎత్తిచూపుతున్నాయని తెలిపారు. 'వేల సంవత్సరాలుగా విద్య నిరాకరించబడిన అణగారిన ప్రజల అభ్యున్నతి కోసం మనం మరిన్ని అవకాశాలను అందించాలి. దీనికి విరుద్ధంగా అటువంటి విద్యార్థుల అవకాశాలను నీట్ అడ్డుకుంటుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ను కేంద్ర విద్యా మంత్రి సమర్థించినప్పటికీ అందుకు భిన్నమైన సంఘటనలు జరుగుతున్నాయి' అని స్టాలిన్ పేర్కొన్నారు.

## జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడులపై అమిత్ షా సమీక్ష...!




శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో ఇటీవల ఉగ్రదాడుల ఘటనల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదివారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత వారంరోజుల వ్యవధిలోనే నాలుగు దాడి ఘటనలు జరగడం, అమర్‌నాథ్ యాత్రకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో భద్రతా చర్యలపై అధికారులతో ఆయన దాదాపు ఐదుగంటల పాటు సమావేశమయ్యారు. ఉగ్రవాదులు భారత భూభాగంలోకి చొరబడేందుకు ఉపయోగిస్తున్న సొరంగాలను గుర్తించాలని.. అదే సమయంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో నిఘా వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు. డ్రోన్ చొరబాట్లను సైతం సమర్థవంతంగా ఎదుర్కోవాలని చెప్పారు. సైన్యం, పారామిలిటరీ బలగాలు పరస్పర సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన స్పందించాలని షా సూచించారు. భద్రతాపరంగా అత్యంత సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, కాబోయే ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, కేంద్ర హోం శాఖ కార్యదర్శి అజరు భల్లా, కేంద్ర నిఘా సంస్థ డైరెక్టర్ తపన్ దేకా, సిఆర్‌పిఎఫ్ డిజి అనీశ్ దయాళ్ సింగ్, బిఎస్‌ఎఫ్ డిజి నితిన్ అగర్వాల్, డిజిపి ఆర్ఆర్ స్వైన్ తదితరులు హాజరయ్యారు. గత వారంరోజుల వ్యవధిలోనే నాలుగు దాడి ఘటనలు జరగడం, అమర్‌నాథ్ యాత్రకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో భద్రతా చర్యలపై అధికారులతో ఆయన దాదాపు ఐదుగంటల పాటు సమావేశమయ్యారు.

# మద్యం ఫ్యాక్టరీలో బాలల వెట్టి




భోపాల్: పుస్తకాలు పట్టుకుని చదువుకోవాల్సిన ఆ చిట్టి చేతులు వెట్టి పనులు చేస్తున్నాయి. ఈ విషయమై ఫిర్యాదునందుకున్న నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సీపీసీఆర్) ఆ ఫ్యాక్టరీపై దాడి చేసింది. అక్కడ పనిచేస్తున్న సుమారు 50 మంది బాలలను రక్షించింది. కానీ ఆ చిన్నారులంతా ఆ తర్వాత అక్కడ కనిపించకుండా పోయారు. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని రైసిన్ జిల్లాలో జరిగింది. సెహత్‌గంజ్‌లోని సోమ్ డిస్టిలరీస్, బ్రూవరీస్‌లో బాల కార్మికులతో పనులు చేయిస్తున్నట్లు బచ్‌పన్ బచావో ఆందోళన్ సంస్థ నుంచి తమకు ఫిర్యాదు అందిందని ఎన్‌సీపీసీఆర్ చైర్మన్ ప్రియాంక్ కనుంగో తెలిపారు. శనివారం తమ బందంతో కలిసి అక్కడ దాడి చేసినట్లు చెప్పారు. సుమారు 50 మంది బాల, బాలికలను రక్షించినట్లు వెల్లడించారు. కాగా, పిల్లలను స్కూల్ బస్సులో మద్యం ఫ్యాక్టరీకి తరలించి పనులు చేయిస్తున్నట్లు తమకు తెలిసిందని ప్రియాంక్ కనుంగో తెలిపారు. రసాయనాల వల్ల పిల్లల చేతులు పాడయ్యాయని అన్నారు. రక్షించిన పిల్లలను అధికారులకు అప్పగించినట్లు చెప్పారు. కానీ కొన్ని గంటల తర్వాత ఆ పిల్లలు మద్యం ఫ్యాక్టరీ నుంచి మాయమయ్యారని ఎన్‌సీపీసీఆర్ చైర్మన్ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ఎక్స్‌లో పేర్కొన్నారు. మరోవైపు మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఈ దాడిపై స్పందించారు. కార్మిక, ఎక్సైజ్, పోలీసు శాఖల నుంచి పూర్తి సమాచారాన్ని కోరినట్లు తెలిపారు. తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# తైవాన్ విలీనాన్ని చైనా గొప్పగా చూస్తోంది:



తైవాన్ అధ్యక్షుడు లైచింగ్ తే కీలక వ్యాఖ్యలు చేశారు. తైవాన్‌ను స్వాధీనం చేసుకోవడం చైనా గొప్ప జాతీయ కారణంగా చూస్తోందని తెలిపారు.వాంపోవా మిలిటరీ అకాడమీ 100వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో లై ప్రసంగించారు. నేటి సైనికులు సవాళ్లను తప్పనిసరిగా గుర్తించాలన్నారు. శత్రువులకు ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగి పోకూడదని చెప్పారు. తైవాన్ జలసంధిలో యథాతథ స్థితిని నాశనం చేస్తున్న చైనా బలమైన ఎదుగుదలను ఎదుర్కోవడం అతిపెద్ద సవాల్‌గా మారిందని నొక్కి చెప్పారు. గొప్ప జాతీయ పునరుద్ధరణ కోసం రిపబ్లిక్ ఆఫ్ చైనాను విలీనం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తైవాన్ జలసంధిలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడే బాధ్యత సైనికులపైనే ఉందన్నారు. తైపీ ప్రజలు మాత్రమే తమ భవిష్యత్తును నిర్ణయించుకోగలరని, బీజింగ్‌తో పదే పదే చర్చలు జరిపామని, కానీ వాటిని తిరస్కరించారని తేల్చి చెప్పారు. కాగా, ఇటీవల తైవాన్ సరిహద్దులో చైనా సైనిక ఒత్తిళ్లను పెంచింది. అంతేగాక యుద్ధ విమానాలు, నౌకలను మోహరించి సైనిక విన్యాసాలు చేపడుతోంది. ఈ నేపథ్యంలోనే లైచింగ్ పై వ్యాఖ్యలు చేశారు.

# జమ్మూ కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్....



శ్రీనగర్: ఉత్తర కాశ్మీర్ బండిపోరా జిల్లాలోని ఆరాగం ప్రాంతంలో ఆదివారం రాత్రి జరిగిన కాల్పుల్లో గుర్తు తెలియని ఉగ్రవాది మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆరాగం ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులు దాక్కొని ఉన్నట్లు సమాచారం అందటంతో భద్రత బలగాలు అక్కడికి చేరుకొని కాల్పులు జరిపాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక ఉగ్రవాది మరణించినట్లు తెలుస్తోంది. ఉగ్రవాది మృతదేహాన్ని డ్రోన్ సాయంతో గుర్తించినట్లు పోలీసులు చెప్పారు. మరోవైపు.. జమ్ము కాశ్మీర్‌లోని పరిస్థితులపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఢిల్లీలో సమావేశం జరిగింది. కాశ్మీర్‌లో చెలరేగుతున్న ఉగ్రవాదం ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను అమిత్ షా ఆదేశించారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో చోటు చేసుకుంటున్న ఉగ్రవాద దాడుల పరిస్థితులను పరిశీలించడానికి సోమవారం చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ అక్కడ పర్యటించనున్నారు.

# రష్యా, ఉక్రెయిన్ ప్రయత్నాల వల్లే శాంతి సాధ్యం



రష్యా, ఉక్రెయిన్ ప్రయత్నాల వల్లే శాంతి స్థాపన సాధ్యమవుతుందని భారత్ స్పష్టం చేసింది. ఉక్రెయిన్ లో శాంతి స్థాపన కోసం స్విట్జర్లాండ్ లో నిర్వహిస్తున్న శాంతి సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పవన్ కపూర్ పాల్గొన్నారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య నిజాయితీ, ఆచరణాత్మకమైన ప్రయత్నాల వల్లే శాశ్వతంగా శాంతి లభిస్తుందన్నారు. స్విస్ శాంతి సదస్సు నుంచి వెలువడే ఏ ఉమ్మడి ప్రకటనను ఆమోదించవద్దని భారత్ నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కీవ్, క్రెమ్లిన్ మధ్య శాంతి.. చర్చలు, దౌత్యం ద్వారానే సాధ్యమవుతోందని పేర్కొన్నారు. ఇదే భారత్ స్పష్టమైన, స్థిరమైన విధానం అని గుర్తుచేశారు. ఉక్రెయిన్, రష్యాకు సంబంధించిన వివాదంపై ఇరుపక్షాలతో భారత్ పరస్పర చర్చలు కొనసాగిస్తుందని పవన్ కపూర్ తెలిపారు. ఉక్రెయిన్‌లో శాశ్వత శాంతి స్థాపన కోసం చేసే అన్ని ప్రయత్నాలకు భారత్ సహకరిస్తుందని అన్నారు. ఇకపోతే, ఉక్రెయిన్ అధ్యక్షుడి అభ్యర్థన మేరకు స్విస్ శాంతి సదస్సు కోసం రష్యాకు ఆహ్వానం అందలేదు. భారత్, అమెరికా, యూకే, జర్మనీ, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, సౌదీ అరేబియా సహా మొత్తం 92 దేశాలు.. 8 అంతర్జాతీయ సంస్థలు సమ్మిట్ లో పాల్గొన్నాయి. భారత్ సహా మరికొన్ని దేశాలు కూడా సమ్మిట్ తుది తీర్మానాలు ఆమోదించకపోవచ్చని తెలుస్తోంది. స్విస్ శాంతి సదస్సు నుంచి వెలువడే ఏ ఉమ్మడి ప్రకటనను ఆమోదించవద్దని భారత్ నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కీవ్, క్రెమ్లిన్ మధ్య శాంతి.. చర్చలు, దౌత్యం ద్వారానే సాధ్యమవుతోందని పేర్కొన్నారు.

## అనన్యసామాన్యం ఖండవల్లి సేవ!


తెలుగునాట తెలుగు భాష నేర్చుకోవడానికి అవకాశాలు మృగ్యమైన కాలంలో మాతృభాషపై మమకారంతో విద్యార్థులకు తెలుగు భాష నేర్చుకునే అవకాశం కల్పించడానికి ఆచార్య ఖండవల్లి లక్ష్మీ రంజనం చేసిన కృషి అనన్య సామాన్యం. సానుకూల దృక్పథంతో, అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలనా కాలంలో తెలుగు సాహిత్యానికి, చరిత్రకు ఖండవల్లి లక్ష్మీ రంజనం విశేష సేవలు అందించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆచార్యుడిగా పనిచేసిన ఆయన విద్యార్థుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు భాషకు ప్రముఖ స్థానం లభించడం వెనుక ఆయన విశేష కృషి దాగి ఉంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రథమంగా ప్రాచ్య కళాశాలను, తెలుగు మీడియం సాయం కళాశాలను, ఒక సంగీత పాఠశాలను నెలకొల్పి, వాటికి విశాలమైన భవనాలు కట్టించారు. తన ఇంటిలోనే వేద పాఠశాలను 1980లో స్థాపించి సర్వ వర్ణాల వారికి తానే వేదాన్ని స్వయంగా బోధించారు. ఆంధ్ర రచయితల సంఘానికి 1957లో అధ్యక్షులై అనేక గ్రంథాలను ముద్రించారు. ఇంగ్లీషు, తెలుగు భాషలలో శరవేగంగా రాసేవారు. మద్రాసు మెయిల్, దక్కన్ క్రానికల్, భారతి, కృష్ణా, స్రవంతి మొదలైన పత్రికలలో అనేకమైన వ్యాసాలు ప్రకటించారు.ఖండవల్లి లక్ష్మీరంజనం ( మార్చి 1, 1908 - జూన్ 18, 1986) సుప్రసిద్ధ సాహిత్యవేత్త, పరిశోధకులు. ఆయన తూర్పు గోదావరి జిల్లా పెదపూడి గ్రామంలోని మాతామహులైన కోరాడ నరసింహులు ఇంటిలో మార్చి 1, 1908 న జన్మించారు. సూర్యనారాయణ, సీతమ్మ తల్లిదండ్రులు. తండ్రి ఉద్యోగ రీత్యా వరంగల్లుకు రావడంతో ఆయన మాధ్యమిక, ఉన్నత పాఠశాల విద్యలు మట్టెవాడలో, హనుమకొండ లోను పూర్తయ్యాయి. తరువాత ఉన్నత విద్యకై హైదరాబాదు చేరుకుని 1924లో నిజాం కళాశాలలో బీఏ సంస్కృతం చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. 1928లో నిజాం కళాశాలలో తెలుగు, సంస్కృతం, ప్రాచీన భారత చరిత్రలలో బి.ఎ. పట్టా పొందారు. తరువాత సిటీ కళాశాలలో అధ్యాపకులుగా చేరి 1936లో తెలుగు, సంస్కృతాలలో ఎం.ఎ. పరీక్షలో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వ ప్రథములుగా ఉత్తీర్ణులయ్యారు. ఖండవల్లి 1936 నుంచే సాహిత్యసేవ ప్రారంభించారు. 'తెలుగుదుక్కి' శీర్షికతో వ్యాసాలు ప్రచురించారు. త్రివేణి లాంటి ఆంగ్ల పత్రికల్లో ఆధునిక కవిత్వం గురించి అనేక వ్యాసాలు రాశారు. 1936లో ఎంఏ (తెలుగు సంస్కృతం)లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు లెక్చరర్ గా చేరారు. రాయప్రోలు సుబ్బారావు పదవీ విరమణ చేశాక ఆచార్య (ప్రొఫెసర్) పీఠాన్ని అధిష్టించారు. ఖండవల్లికి విద్యార్థి దశ నుంచే ఆదిరాజు వీరభద్రరావు లాంటి పరిశోధకులతో, గోలకొండ పత్రికా సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి లాంటి ప్రజా సాహిత్య సేవకులతో, లోకనంది నారాయణ లాంటి సాహిత్య పోషకులతో పరిచయం ఏర్పడింది. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో అధ్యాపకులుగా చేరి, తరువాత 1946లో ఆ శాఖకు అధ్యక్షులై, 1964లో పదవీ విరమణ చేశారు. ఆయన కృషి కారణంగా తెలంగాణలో 1956 నుంచి ప్రాచ్య భాషాధ్యయనంలో డిగ్రీ తరగతులు (బీఓఎల్) మొదలయ్యాయి. 1957 నుంచి ఓరియంటల్ కళాశాలలు సాయంకాలం పూట పనిచేసేలా ప్రారంభమయ్యాయి. ఇంగ్లీషు భాషా పరిచయం లేని పేదసాదా విద్యార్థులు ఈ కళాశాలల్లో చదివి, ఎంఏ తెలుగు, సంస్కృతం పట్టాలు పొంది కళాశాలల ఉపన్యాసకులు కాగలిగారు. 1966లో తెలుగు మాధ్యమంలో సాయం డిగ్రీ కళాశాలను స్థాపించారు. 1960లో హైదరాబాదులో వేద పాఠశాలను ప్రారంభించి, తాను కూడా తరగతులు తీసుకునేవారు. ఉస్మానియాలో ఆయన కాలంలో తెలుగు శాఖ బాగా అభివృద్ధి చెంది, తెలుగు ఎం.ఎ. చదివే విద్యార్థుల సంఖ్య పెరిగి, 1952 నుండి తెలుగులో పి.హెచ్.డి. పట్టాలకు పరిశోధన ప్రారంభమైంది. ఆయన రాసిన పుస్తకాల్లో ఆంధ్రుల చరిత్ర%–% సంస్కృతి, ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము, తెనుగుదుక్కి, లక్ష్మీరంజనం వ్యాసావళి, ఆంధ్రదేశ చరిత్ర భూగోళ సర్వస్వము మూడు సంపుటాలు, కాసె సర్వప్ప రాసిన సిద్దేశ్వర చరిత్రము, శ్రీనాథుని హరవిలాసము (పరిష్కరణ గ్రంథాలు) ప్రసిద్ధాలు. ఆయన ఆంధ్ర మహాభారతం పరిశోధన ప్రతిని ఎనిమిది సంపుటాలుగా తెలుగు శాఖ పక్షాన ప్రకటించారు.వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ఒక విద్యాసంస్థను ప్రారంభించి బాల బాలికలకు వేరువేరుగా ఉన్నత పాఠశాలలను నెలకొల్పారు.కొమర్రాజు లక్ష్మణరావు... విజ్ఞాన సర్వస్వం ముద్రించడంలో ఖండవల్లి విశిష్టమైన కృషిచేశారు. ఆయన 'ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము' అనే చక్కని రచన చేశారు. సోదరుడు ఖండవల్లి బాలేందు శేఖరంతో కలసి తెలుగులోను, ఇంగ్లీషులోను రచించిన 'ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి' అమూల్యమైన గ్రంథం. హైదరాబాద్ లోని శ్రీకృష్ణదేవరాయ గాంధ్ర భాషా నిలయం కార్యదర్శిగా రెండేళ్లపాటు పనిచేశారు. పుస్తకాల సేకరణ, చందాల కోసం తెలంగాణ అంతటా పర్యటించారు. వర్ధంతులు, జయంతులు ఎన్నో జరిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్ సభ్యులుగా పనిచేసి దాని విస్తరణకు విశేష కృషి చేశారు. 'నిజాం రాష్ట్ర గ్రంథాలయ సంఘం' కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులుగా 1964లో విశ్రాంతి తీసుకున్నాక, మరో 22 సంవత్సరాలు సాహిత్య సేవ చేసి, 1986, జూన్ 18న హైదరాబాద్‌లో మరణించారు. ఆయన స్థాపించిన ఆంధ్ర ప్రాచ్య కళాశాల ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ప్రభుత్వ ప్రాచ్య కళాశాలగా అభివృద్ధి చెందింది. ఖండవల్లి శత జయంతి, కళాశాల స్వర్ణోత్సవాలు 2008లో హైదరాబాదులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక సంచికను ప్రచురించారు.

# ప్రాణాలు తీస్తున్న బ్రెయిన్ హేమరేజ్ కేసులు....




ప్రతి సంవత్సరం వేడి మరింత పెరుగుతుంది. రోజు రోజుకు ఎండలు పెరగడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని రాష్ట్రాల్లో రికార్డు స్థాయి ఎండలు నమోదు అవుతున్నాయి.మరోవైపు ఎండ వేడి ఉంటూనే వర్షాలు కూడా కురుస్తున్నాయి. రెండు కలిసి ఉండటంతో ప్రజలు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. వాతావరణంలో మార్పులు, తినే ఆహారం వంటి వాటివల్ల ఆసుపత్రుల్లో బ్రెయిన్ హెమరేజ్ కేసులు నమోదవుతున్నాయి. ఢిల్లీలోని ఎయిమ్స్, సప్దర్‌జంగ్‌తో సహా అనేక ఆసుపత్రులలో బ్రెయిన్ హెమరేజ్ కేసులు నమోదవుతున్నాయి. సాధారణంగా వేసవిలో బ్రెయిన్ హెమరేజ్ కేసులు చాలా అరుదుగా నమోదవుతుంటాయి. అయితే విపరీతమైన వేడి, ఉష్ణోగ్రతలో ఆకస్మిక మార్పుల వల్ల మెదడు రక్తస్రావం బారిన పడే అవకాశం ఉందంటున్నారు వైద్యులు. ఈ వ్యాధి వల్ల యువత కూడా ఇబ్బంది పడుపతున్నారు. కొందరికి అధిక రక్తపోటు కూడా వస్తుందట. ఎక్కువ ఎండ వేడి, సూర్యరశ్మి, ఉష్ణోగ్రతలతో పాటు ఉండటం. కొందరు వెంటనే వెళ్లి ఏసీలో కూర్చోవడం వల్ల బ్రెయిన్ హెమరేజ్ ప్రమాదం పెరుగుతుంది అంటున్నారు వైద్యులు.ఉష్ణోగ్రతలో ఆకస్మిక పెరుగుదల, తగ్గుదల వల్ల మెదడులోని రక్త ప్రసరణను ప్రభావితం అవుతుంది. ఇది రక్తస్రావానికి కూడా దారితీస్తుంది. కొంతమంది బ్రెయిన్ హెమరేజ్ పేషెంట్లకు వెంటిలేటర్ కూడా పెట్టాల్సే పరిస్థితులు వస్తున్నాయట. బయట వేడిగా ఉండటం.. ఆఫీసుల్లో, ఇళ్లలో %ూజ% ల కింద కుర్చోవడం వంటి వల్ల శరీరం అకస్మాత్తుగా దాదాపు 50 డిగ్రీల ఉష్ణోగ్రత నుంచి 20 నుండి 25 డిగ్రీల వరకు చేరుకుంటుంది. అటువంటి పరిస్థితిలో మెదడు పనితీరు దెబ్బతింటుంది అంటున్నారు నిపుణులు.ఉష్ణోగ్రతలో ఇటువంటి ఆకస్మిక మార్పులకు మెదడు సర్దుబాటు వెంటనే చేసుకోదట. మెదడుకు తగినంత ఆక్సిజన్ అందకపోవడంతో రక్తస్రావం జరుగుతుంది. ఆక్సిజన్ లేకపోవడం వల్ల మెదడులోని నరాలు కూడా దెబ్బతినే అవకాశం ఉంటుంది. మెదడులోని నరాలు పగిలిపోయి మెదడులో రక్తస్రావం ప్రారంభమవుతుంది. రోగికి సకాలంలో చికిత్స అందించకపోతే ఆ వ్యక్తి మృతి చెందే అవకాశం కూడా ఉందంటున్నారు వైద్యులు. అయితే ఈ వ్యాధి లక్షణాలు కూడా తెలుసుకోండి. ఆకస్మికంగా తీవ్రమైన తలనొప్పి రావడం. ముఖం తిమ్మిరిగా అనిపించడం, మాట్లాడటానికి ఇబ్బంది పడటం, నడవడానికి ఇబ్బంది పడటం వంటివి జరుగుతాయి. ఢిల్లీలోని ఎయిమ్స్, సప్దర్‌జంగ్‌తో సహా అనేక ఆసుపత్రులలో బ్రెయిన్ హెమరేజ్ కేసులు నమోదవుతున్నాయి. సాధారణంగా వేసవిలో బ్రెయిన్ హెమరేజ్ కేసులు చాలా అరుదుగా నమోదవుతుంటాయి. అయితే విపరీతమైన వేడి, ఉష్ణోగ్రతలో ఆకస్మిక మార్పుల వల్ల మెదడు రక్తస్రావం బారిన పడే అవకాశం ఉందంటున్నారు వైద్యులు.

# షుగర్ ఉన్న వారు రాత్రి అన్నం తినవచ్చా...?




షుగర్ వ్యాధి ఎంతో మందిని ఇబ్బంది పెడుతుంది. ఒకసారి ఇది వస్తే చాలా జాగ్రత్త పడాల్సిందే. లేదంటే మరిన్ని రోగాలకు మనవే మన బాడీలోకి రోగాలని ఆహ్వానించినవారిమి అవుతాము.షుగర్ వచ్చినవారు ఫుడ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి అంటారు నిపుణులు. ముఖ్యంగా రాత్రి భోజనం తీసుకోవద్దు అని చెప్తారు. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని..అందుకే అన్నం తీసుకోకపోవడం మంచిది అంటారు. మరి రాత్రి అన్నం తినవచ్చా? లేదా? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.రోజూ అన్నం తినడం వల్ల షుగర్ పెరిగే అవకాశం ఉందట. ఎందుకంటే బియ్యంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి.. అన్నం ఎక్కుగా తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతుంటాయి. ఇప్పటికే షుగర్ ఉంటే వైట్‌రైస్ తినకపోవడం చాలా బెటర్. వైట్ రైస్‌తో పోలిస్తే మన ఆరోగ్యానికి బ్రౌన్‌రైస్ మరింత మంచిదట. టైప్ 2 షుగర్ ఉన్నవారిలో ఇన్సులిన్ నిరోధకతని శరీరం కలిగి ఉంటుంది.అయితే రక్తంలో చక్కెర పెరుగుదలని సరిగ్గా భర్తీ చేయడానికి తగినంతగా ఉత్పత్తి చేయకపోవచ్చు.అందుకే రోజంతా కార్బోహైడ్రేట్స్ తినాలి. రాత్రుళ్ళు మాత్రం వైట్‌రైస్ బదులు బ్రౌన్‌రైస్, క్వినోవా, ఫైబర్ ఎక్కువగా ఉండే ఫుడ్ తీసుకుంటే మీ షుగర్ ను కాస్త కంట్రోల్ లో ఉంచుకోవచ్చు. ఎందుకంటే.. తెల్ల బియ్యంలో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంటే త్వరగా జీర్ణమై రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి సహాయం చేస్తుంది. ఇక రాత్రి సమయంలో జీవక్రియని మందగిస్తుంది. కాబట్టి, ఎక్కువగా ఇలాంటి ఫుడ్స్ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతుంటాయి. తెల్లబియ్యంలో కార్బోహైడ్రేట్ కంటెంట్ ఎక్కువ ఉంటుంది. అంతేకాదు అధిక కేలరీలు, కార్బోహైడ్రేట్స్ లు ఉంటాయి. వీటి వల్ల బరువు పెరుగుతారు. కానీ డయాబెటిక్ ఉన్నవారికి బరువు పెరగడం మంచిది కాదు. మరో విషయం ఏంటంటే బియ్యంలో ఫైబర్ ఉండదు. కానీ, అధిక చక్కెర స్థాయిల కారణంగా జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం పడే అవకాశం ఎక్కువ ఉంటుంది. షుగర్ ఎక్కువగా ఉంటే కాలేయం కూడా దెబ్బతింటుంది అంటున్నారు నిపుణులు. కాబట్టి, రాత్రుళ్ళు వైట్ రైస్ బదులు, సలాడ్స్, బ్రౌన్‌రైస్, క్వినోవా వంటివి తినడం వల్ల మీ ఆరోగ్యాన్ని మీరు కాపాడుకోవచ్చు.

## వీరికి నారింజ పండ్లు విషంతో సమానం..!




నారింజ పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. చలికాలంలో ఈ పండ్లను తినడం మంచిదని వైద్యులు సూచిస్తుంటారు. కానీ కొన్ని రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు నారింజ పండు తినడం అస్సలు మంచిది కాదట. ఒకవేళ పోనిలే పర్లేదు.. అని తింటే వారి సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. కాబట్టి ఎవరెవరు నారింజను తినకూడదు. ఏయే ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ నారింజ పండ్లకు దూరంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందామా..కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు నారింజ పండ్లకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు ఆరెంజ్ తింటే.. వారి సమస్య ఇంకాస్త రెట్టింపు అవుతుంది. అలాగే నారింజ పండ్లు కొందరికి గుండెల్లో మంటను కలిగిస్తాయి.జలుబు, దగ్గుతో బాధపడేవారు నారింజకు దూరంగా ఉండాలట. నారింజలో ఆస్ట్రింజెంట్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి జలుబు, దగ్గుతో బాధపడేవారు వీటికి దూరంగా ఉండాలి. వీటిని తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు వచ్చే అవకాశాలు పెరుగుతాయి.ఎసిడిటీతో బాధపడేవారు ఎట్టి పరిస్థితుల్లోనూ నారింజను తినకూడదు. ఎందుకంటే నారింజలో యాసిడ్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఎసిడిటీతో బాధపడేవారు నారింజ పండ్లను తింటే కడుపులో యాసిడ్ పరిమాణం పెరుగుతుంది. ఇది కడుపు నొప్పికి దారి తీస్తుంది. దంత సమస్యలతో బాధపడేవారు నారింజను తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా దంతాలు బలహీనంగా ఉన్నవారు నారింజకు దూరంగా ఉండాలి. పంటి ఎనామెల్‌తో పాటు, కాల్షియం, బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. దీంతో దంతాల ఆరోగ్యం దెబ్బతింటుంది.

## ఊపిరితిత్తులను క్లీన్ చేసే మూలికలు!



నేడు మనం జీవిస్తున్న ప్రపంచంలో ఎయిర్ పొల్యూషన్ ఒక ప్రధాన సమస్యగా మారింది. కాబట్టి మన ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా వ్యాయామం, సమతుల్య ఆహారం మొదలైనవి ఇందులో ముఖ్యమైన పాత్ర పోషిస్తుండగా, ప్రకృతి మనకు మూలికల రూపంలో అద్భుతమైన ఉపశమనాన్ని అందిస్తుంది. తులసి: శతాబ్దాలుగా తులసిని ఔషధంగా ఉపయోగిస్తున్నారు. ఊపిరితిత్తులను శుభ్రపరిచే సామర్థ్యంతో సహా అనేక ఆరోగ్య ప్రయోజనాల కోసం తులసి ఆయుర్వేదంలో ప్రముఖమైనది. తులసిలోని ఫైటోకెమికల్స్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉన్నాయి. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శ్వాసనాళాల్లో మంటను తగ్గించి, శ్వాసకోశ రద్దీని తగ్గించడంలో సహాయపడతాయి. మీరు మీ రోజువారీ ఆహారంలో తులసి ఆకులను నేరుగా లేదా టీ రూపంలో చేర్చుకోవచ్చు. మెంతులు: ఊపిరితిత్తులను శుభ్రపరిచే మరో మూలిక మెంతి. ఇది జలుబు, దగ్గును తగ్గిస్తుంది. మరియు మొత్తం ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది. బ్రోన్కైటిస్ మరియు ఉబ్బసం వంటి శ్వాస కోశ సమస్యలను నయం చేయడంలో మేక పాలు ప్రభావవంతంగా ఉన్నాయని చాలా అధ్యయనాలు చూపిస్తున్నాయి. అల్లం:యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటీమైక్రోబయల్ గుణాలు పుష్కలంగా ఉన్న అల్లం ఊపిరితిత్తుల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. అల్లం శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది మరియు శ్వాసకోశంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. మీ ఆహారంలో అల్లం చేర్చుకోవడం వల్ల ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది మరియు శ్వాసకోశ పనితీరును మెరుగుపరుస్తుంది.లైకోరైస్: శతాబ్దాలుగా శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడానికి లికోరైస్‌ను ఆయుర్వేద వైద్యంలో ఉపయోగిస్తున్నారు. లైకోరైస్‌లోని సమ్మేళనాలు ఎక్స్‌పెక్టరెంట్‌గా పనిచేస్తాయి మరియు శ్వాసకోశంలోని శ్లేష్మాన్ని బయటకు పంపడంలో సహాయపడతాయి. అలాగే, ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాల వల్ల బ్రోన్కైటిస్ మరియు డ్రై థ్రోట్ వంటి సమస్యలకు చికిత్స చేయడంలో కూడా ఇది సహాయపడుతుంది. మీ రోజువారీ ఆహారంలో లైకోరైస్‌ను టీగా లేదా సప్లిమెంట్‌గా చేర్చుకోవడం వల్ల మీ ఊపిరితిత్తులను శుభ్రపరచడంలో సహాయపడుతుంది.


# రాత్రి భోజనం ఆలస్యంగా చేస్తున్నారా...?




చాటింగ్, మీటింగ్, ఫ్రెండ్స్ తో సిట్టింగ్ అయిన తర్వాతనే రాత్రి భోజనం చేస్తారు. కొందరు పని వల్ల కూడా లేట్ గా తింటారు. అయితే రాత్రి సమయంలో ఆలస్యంగా భోజనం చేయకూడదట. ముఖ్యంగా కొవ్వులు, చక్కెర ఉన్న ఆహారాన్ని అసలే తినకూడదట. అయితే పడుకోవటానికి 3 గంటల్లోపు భోజనం చేసేవారిలో పెద్దపేగు చివర క్యాన్సర్ వచ్చే ముప్పు పెరుగుతుంది అంటున్నారు నిపుణులు. రాత్రి భోజనాన్ని త్వరగా తినేవారితో పోలిస్తే ఆలస్యంగా తినేవారికి చిన్న కణితి ఏర్పడే అవకాశం 46% ఎక్కువగా ఉంటున్నట్టు షికాగోలోని రష్ యూనివర్సిటీ పరిశోధకులు గుర్తించారు. ఇలాంటి వారిలో మూడు కన్నా ఎక్కువ కణితులు తలెత్తే ముప్పు 5.5 రెట్లు ఎక్కువగా ఉందట. నిజానికి ఇలాంటి కణితులు క్యాన్సర్ రహితవే. ఈ కణితుల్లో కొన్ని క్యాన్సర్‌గా మారే ప్రమాదముంది. జీర్ణకోశంలో ఇవి ఉండేచోటు, సైజును బట్టి ఇది ఆధారపడి ఉంటుందట. అసలు ఈ పెద్దపేగు క్యాన్సర్‌కూ ఆలస్యంగా భోజనం చేయటానికీ సంబంధం ఏంటి అనుకుంటున్నారా? అయితే ఆలస్యంగా భోజనం చేసినప్పుడు మెదడు అది రాత్రి సమయమని గ్రహిస్తుందట.

# టాల్కమ్ పౌడర్‌తో క్యాన్సర్....

పిల్లలను వేడి, చెమట నుండి రక్షించడానికి చాలా మంది తల్లులు తమ పిల్లలకు స్నానం చేయించిన వెంటనే ఒంటినిండా టాల్కమ్ పౌడర్‌ను పూస్తారు. ఇలా చేయడం వల్ల పిల్లలు ఫ్రెష్‌గా ఉంటారు.అయితే టాల్కమ్ పౌడర్ వంటి సౌందర్య ఉత్పత్తులు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయని పరిశోధనలో వెల్లడైంది. ఇందులో ఆస్బెస్టాస్ అనే మూలకం ఉన్నట్టుగా పరిశోధకులు గుర్తించారు. ఇది క్యాన్సర్ సంబంధిత వ్యాధులను పెంచుతుంది. పిల్లలకు హానికరం. కాబట్టి, టాల్కమ్ పౌడర్ వినియోగంపై నిపుణులు ఏం చెబుతున్నారు.?ఈ టాల్కం పౌడర్ మీ పిల్లలకు ఎలా హాని కలిగిస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. పౌడర్‌లో టాల్క్ అనే మూలకాన్ని కలిగి ఉంటాయి. ఇది భూమి నుండి సేకరించిన ఖనిజం. ఇది తేమను గ్రహించడానికి, ఘర్షణను తగ్గించడానికి ఉపయోగించబడుతుంది. కాబట్టి కాస్మెటిక్ కంపెనీలు దీనిని బేబీ పౌడర్, ఐషాడో, ఇతర వస్తువులను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. అదేవిధంగా, ఆస్బెస్టాస్ టాల్కమ్ పౌడర్‌లో కూడా కనిపిస్తుంది. ఇది టాల్క్ లాగా భూమి నుండి సేకరించబడుతుంది. ఈ ఆస్బెస్టాస్‌ను శరీరంలోకి పీల్చుకుంటే,




క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల ఇలాంటి కాస్మెటిక్ ఉత్పత్తులను వాడకుండా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. టాల్కమ్ పౌడర్‌లో క్యాన్సర్ కారకాలు ఉండవచ్చు. క్యాన్సర్‌పై పరిశోధన చేస్తున్నప్పుడు, టాల్కమ్ పౌడర్‌ను క్యాన్సర్‌కు కారణమయ్యే పదార్థాలుగా చేర్చారు. టాల్క్ కొన్ని కణాలు అండాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ఇది కాకుండా, పిల్లలు టాల్కమ్ పౌడర్ కణాలను పీల్చినట్లయితే అప్పుడు ఊపిరితిత్తులు, శ్వాసకోశ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందంటున్నారు.

## దోసకాయను ఇలా తినండి......!



దోసకాయ తినడం శరీరానికి పోషకాలు అందుతాయి. వీటిని తినడం చాలా మందికి ఇష్టం కూడా. కానీ, వీటిని నీటిలో వేసుకుని ఆ నీరు తాగితే లాభాలు మరింత ఎక్కువ ఉంటాయి.ఈ నీటిని పరిగడపున తాగితే జబ్బులు వచ్చే సమస్యని తగ్గించుకునే అవకాశం ఎక్కువ ఉంటుందట. ఈ నీటిని తాగడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. మరి ఈ నీరును ఎలా తయారు చేసుకోవాలి అంటే.. పై తొక్కని పీల్ చేయాలి. ఆ తర్వాత వీటిని చిన్న ముక్కలుగా కట్ చేసుకొని ఈ ముక్కలను రాత్రంతా నీటిలో నానబెట్టాలి. అంతే ఈ నీటిని ఉదయాన్నే తాగండి. మరి దీన్ని తాగడం వల్ల ప్రయోజనాలు కూడా తెలుసుకుందాం. అయితే దోసకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయనే విషయం తెలిసిందే. కేలరీలు తక్కువగా ఉంటాయి కానీ విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. ఈ నీటిని తాగితే విటమిన్ సి, కె, పొటాషియంల, మెగ్నీషియం, మాంగనీస్‌లు శరీరానికి కావాల్సినంత అందుతాయి. దోసకాయలో ఉండే పొటాషియం రక్తపోటుని నియంత్రిస్తుంది.






# అప్పుడు పుష్ప ది రైజ్..

## ఇప్పుడు ప్రభాస్ కల్కి 2898 ఏడీ







గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సైన్స్ ఫిక్షన్ జోనర్ చిత్రం కల్కి 2898 ఏడీ. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రభాస్, నాగ్ అశ్విన్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. వైజయంతీ మూవీస్ తెరకెక్కిస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ తెరపైకి వచ్చింది. తమిళనాడులో ఈ చిత్రాన్ని శివకార్తికేయన్‌తో ఎస్‌కే 23 చిత్రాన్ని తెరకెక్కిస్తున్న శ్రీలక్ష్మి మూవీస్ పంపిణీ చేయనుంది. కల్కి 2898 ఏడీ థ్రియాట్రికల్ డిస్ట్రిబ్యూషన్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ భారీ మొత్తానికి దక్కించుకుంది. ఈ బ్యానర్ గతంలో తమిళనాడులో పుష్ప ది రైజ్‌ను విడుదల చేయగా మంచి వసూళ్లు రాబట్టింది. మరి కల్కి 2898 ఏడీ ఎలాంటి కలెక్షన్లు రాబడుతుందో చూడాలి. ఇప్పటికే మేకర్స్ The Prelude of Kalki2898AD పేరుతో ఎపిసోడ్ 1 ను విడుదల చేయగా.. ఈ కథ అన్నింటికీ క్లైమాక్స్. మన కలియుగంలో ఏం జరుగబోతుంది. ఎలా జరుగొచ్చు. కేవలం ఇండియాలోనే కాదు ప్రపంచంలో ప్రతీ ఒక్కరూ ఈ కథతో అనుబంధం కలిగిఉంటారంటూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు నాగ్ అశ్విన్. ఈ మూవీలో ప్రభాస్ భైరవ పాత్రలో నటిస్తుండగా.. అతడి దోస్త్ బుజ్జి గా స్పెషల్ కారు కనిపించనుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడు. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# విడాకులు సప్తమి గౌడ వల్లేనట..

## కన్నడ హీరో మాజీ భార్యపై కాంతార హీరోయిన్ పరువు నష్టం దావా



కన్నడ ఇండస్ట్రీలో కొన్ని రోజులుగా వివాదాలు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. ఇటీవలే ఓ హత్య కేసులో కన్నడ స్టార్ హీరో దర్శన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారని తెలిసిందే. ఈ వివాదం కొనసాగుతుండగానే.. మరో హాట్ న్యూస్ తెరపైకి వచ్చింది. కాంతార ఫేం సప్తమి గౌడ కన్నడ నటుడు యువ రాజ్‌కుమార్ మాజీ భార్య శ్రీదేవిపై పరువు నష్టం దావా వేసింది. వివరాల్లోకి వెళితే.. కన్నడ హీరో శివరాజ్‌కుమార్ సోదరుడి కుమారుడు యువ రాజ్‌కుమార్ యువ సినిమాతో డెబ్యూ ఇచ్చాడు. ఈ సినిమాలో సప్తమి గౌడ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. యువ రాజ్‌కుమార్ తన భార్య శ్రీదేవి కి విడాకులివ్వడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే శ్రీదేవి చాలా ఇంటర్వ్యూల్లో తన విడాకుల విషయాన్ని ప్రస్తావిస్తూ సప్తమి గౌడ వల్లే తనకిలా జరిగిందంటూ చెప్పుకొచ్చింది. సప్తమి గౌడ, తన భర్త అఫైర్ వల్ల తమ పెండ్లి పెటాకులైందంటూ వాపోయింది శ్రీదేవి. శ్రీదేవి తనపై పదే పదే దాడి చేస్తుండటంతో.. సప్తమి గౌడ తాజాగా రూ.10 కోట్లకు పరువు నష్టం దావా వేసింది. తనకు నష్టపరిహారం చెల్లించడంతోపాటు ప్రజల ముందు క్షమాపణలు చెప్పాలని శ్రీదేవిని డిమాండ్ చేస్తోంది సప్తమి గౌడ. ఈ వివాదం రాబోయే రోజుల్లో ఏ స్థాయికి వెళ్తుందనేది చూడాలి మరి.

గరుడ వార్త
బుధవారం, జూన్ 19, 2024

# పన్ను విధానాల్లో మినహాయింపులు....?



నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం వచ్చే నెలలో బడ్జెట్‌ను సమర్పించనుంది. బీజేపీతో పాటు దాని కూటమి పార్టీల నుంచి 72 మంది సభ్యులు క్యాబినెట్, సహాయ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. జూలైలో ఆమె 6వ పూర్తి స్థాయి కేంద్ర బడ్జెట్‌ను సమర్పించేందుకు మార్గం సుగమం చేసింది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆమె ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌ను కూడా సమర్పించారు. ఈ సారి కేంద్రం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బడ్జెట్ - 2024 గురించి వివరాలను తెలుసుకుందాం. నూతన బడ్జెట్‌లో మోదీ ప్రభుత్వం తమకు పన్ను మినహాయింపు ఇస్తుందని పన్ను చెల్లింపుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సెక్షన్ 80 సీ, 80డీ కింద మినహాయింపు పరిమితుల్లో సీతారామన్ సవరణ చేస్తారని నిపుణులు కూడా అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం చివరిసారిగా 2014-15 కేంద్ర బడ్జెట్‌లో సెక్షన్ 80సీ కింద మినహాయింపు పరిమితిని సవరించింది. ఈ సెక్షన్ కింద పన్ను ప్రయోజనాల కోసం రూ. 1.5 లక్షల నుంచి రూ. 1 లక్షకు పెంచింది. మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులకు మినహాయింపు ప్రయోజనాల పరంగా 80సీ అత్యంత కీలకమైన విభాగం. సెక్షన్ 80సీ కింద పన్ను చెల్లింపుదారులు పీపీఎఫ్, ఎన్‌పీఎస్, చిన్న పొదుపులు, జీవిత బీమా, ఈఎల్ఎస్ఎస్, యులిప్‌లు, హోమ్ లోన్ ప్రిన్సిపల్ రీపేమెంట్ అనేక ఇతర పెట్టుబడులపై పన్ను ప్రయోజనాలను పొందవచ్చు. కొత్త ప్రభుత్వంలో పన్ను చెల్లింపుదారులు స్పష్టమైన, మరింత సమర్థవంతమైన పన్ను వ్యవస్థ కోసం సంస్కరణలను ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని పన్ను స్లాబ్‌లను తగ్గించడంతో పాటు మినహాయింపులను క్రమబద్ధీకరించడం వంటి సాధారణ ప్రజలకు సమ్మతిని సులభతరం చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ప్రాసెసింగ్ సమయాన్ని తగ్గించడంతో పాటు పారదర్శకతను మెరుగుపరచడానికి పన్ను విధానంలో డిజిటల్ సిస్టమ్‌ను పెంచేలా చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా స్కూల్ ఫీజులపై మినహాయింపు సెక్షన్ 80సీ నుంచి మినహాయింపును ఇస్తారని చెబుతున్నారు.

## జొమాటో చేతికి ఆ పేటీఎం బిజినెస్..




పేటీఎంకు సంబంధించిన మూవీ టికెటింగ్ అండ్ ఈవెంట్స్ బిజినెస్‌ను ఫుడ్ డెలివరీ దిగ్గజం జొమాటో కొనుగోలు చేయబోతోంది. రూ. 1,500 కోట్లకు ఈ బిజినెస్‌ను కొనుగోలు చేసేందుకు జొమాటో చర్చలు జరుపుతోందని, ఈ చర్చలు పురోగతిలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఎకనామిక్ టైమ్స్ తెలిపింది. పేటీఎం ఈవెంట్లు, మూవీ టికెటింగ్ వ్యాపారంపై జొమాటో ఆసక్తి వ్యూహాత్మకంగా సరిపోతుందని, ఆహారం, కిరాణా, వినోదంతో సహా వివిధ కేటగిరీల్లో వినియోగదారుల డిమాండ్‌ను చేజిక్కించుకోవడమే దాని విస్తృత లక్ష్యమని ఈటీ నివేదిక పేర్కొంది. ఈ కొనుగోలు ఖరారైతే క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బ్లింకిట్ (గతంలో గ్రోఫర్స్)ను కొనుగోలు చేసిన తర్వాత జొమాటోకి ఇది రెండో అతిపెద్ద కొనుగోలు అవుతుంది. 2022లో రూ. 4,447 కోట్ల విలువైన బ్లింకిట్‌ను జొమాటో కొనుగోలు చేసింది. క్విక్ కామర్స్ విభాగంలో పోటీ పెరిగిన నేపథ్యంలో జొమాటో తన క్విక్ కామర్స్ అనుబంధ సంస్థ బ్లింకిట్ లోకి రూ. 300 కోట్లు చొప్పించనుంది. తాజా విడతలో బ్లింకిట్ లో జొమాటో మొత్తం పెట్టుబడులు రూ. 2,300 కోట్లకు చేరినట్లు టోఫ్లర్ నుంచి లభించిన ఫైలింగ్స్ ద్వారా వెల్లడైంది. పేటీఎం తన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ బిజినెస్‌కు సంబంధించిన వ్యాపార గణాంకాలను వెల్లడించలేదు. 2024 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో పేటీఎం తన మార్కెటింగ్ సేవల వ్యాపారంలో రూ . 1,740 కోట్లు వార్షిక అమ్మకాలను నివేదించింది, ఇందులో సినిమా, ఈవెంట్లు, క్రెడిట్ కార్డ్ మార్కెటింగ్, గిఫ్ట్ వోచర్లు ఉన్నాయి.

## మరో భారీ డీల్‌ను దక్కించుకున్న ఇన్ఫోసిస్




భారత ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ పలు కొత్త ప్రాజెక్టులతో దూసుకెళ్తోంది. తాజాగా స్వీడన్ రిటైలర్ ఐకియా నుంచి 100 మిలియన్ డాలర్ల (రూ. 850 కోట్లు) డీల్‌ను దక్కించుకుంది. హెచ్‌సీఎల్, క్యాప్ జెమినీ, డీఎక్స్‌సీ వంటి బడా కంపెనీలను దాటుకుని ఈ భారీ డీల్‌ను సొంతం చేసుకుంది. ఈ ఐదేళ్ల ఒప్పందం ప్రకారం.. ఇన్ఫోసిస్ 1,70,000 మంది ఉద్యోగులకు సర్వీస్ డెస్క్, సర్వీస్ నౌ ఆధారిత ఎంటర్‌ప్రైజ్ సర్వీస్ మేనేజ్మెంట్, ఐటీ సర్వీసెస్ మేనేజ్మెంట్‌ను అందిస్తుంది. ఇన్ఫోసిస్ కన్జ్యూమర్, రిటైల్, లాజిస్టిక్స్ గ్లోబల్ హెడ్, ఈవీపీ కర్మేష్ వాస్వానీ ఈ డీల్‌కు నేతృత్వం వహించారు.

## ఢిల్లీ, ముంబయిలను దాటేసింది సిటీ.....



పెట్రోల్ బిల్లు భారంతోపాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఆల్టర్నేటివ్ ఫ్యుయల్‌తో నడిచే వాహనాలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ప్రజలు సైతం ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రత్యేకించి పెట్రోల్ లేదా డీజిల్ వేరియంట్ కార్ల కంటే ఎలక్ట్రిక్ కార్ల కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఏడాదికేడాది ఎలక్ట్రిక్ కార్ల కొనుగోళ్లు పెరుగుతున్నాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో ఈవీ కార్ల రిజిస్ట్రేషన్లు పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీతోపాటు దేశ ఆర్థిక రాజధానిగా పేరొందిన ముంబై, దాని శివారున గల పుణె నగరాల్లోనే ఇప్పటి వరకూ ఈవీ కార్ల రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగేవి. కానీ దక్షిణాది రాష్ట్రం కర్ణాటక రాజధాని బెంగళూరులో 2023లో ఎలక్ట్రిక్ కార్ల కొనుగోళ్లు పెరిగాయి. దీంతో ఈవీ కార్ల రిజిస్ట్రేషన్లలో ఢిల్లీ, ముంబై, పుణె నగరాలను బెంగళూరు దాటేసింది. గతేడాది బెంగళూరులో 8,690 ఈవీ కార్ల రిజిస్ట్రేషన్ జరిగింది. 2022తో పోలిస్తే 121.2 శాతం వృద్ధిరేటు నమోదైంది. 2022లో బెంగళూరులో కేవలం 2,479 ఈవీ కార్ల రిజిస్ట్రేషన్ మాత్రమే జరిగిందని జాటో డైనమిక్స్ ఇండియా నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా గతేడాది 87,927 ఈవీ కార్ల రిజిస్ట్రేషన్ జరిగింది. 2022తో పోలిస్తే 143.7 శాతం ఎక్కువ. బెంగళూరు తర్వాత 2023లో 8,211 ఈవీ కార్ల రిజిస్ట్రేషన్లలో ఢిల్లీ రెండో స్థానంలో నిలిచింది. హైదరాబాద్‌లో 6,408, ముంబైలో 5,425, పుణెలో 3,991 యూనిట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. 2022లో 4,745 ఎలక్ట్రిక్ కార్ల రిజిస్ట్రేషన్లతో ముంబై మొదటి స్థానంలో నిలిస్తే, 3748 యూనిట్లతో ఢిల్లీ, 2914 కార్లతో పుణె, 2,479 యూనిట్లతో బెంగళూరు, 2,225 ఈవీ కార్లతో హైదరాబాద్.. టాప్-5 స్థానాల్లో నిలిచాయి.


కానీ దక్షిణాది రాష్ట్రం కర్ణాటక రాజధాని బెంగళూరులో 2023లో ఎలక్ట్రిక్ కార్ల కొనుగోళ్లు పెరిగాయి. దీంతో ఈవీ కార్ల రిజిస్ట్రేషన్లలో ఢిల్లీ, ముంబై, పుణె నగరాలను బెంగళూరు దాటేసింది. గతేడాది బెంగళూరులో 8,690 ఈవీ కార్ల రిజిస్ట్రేషన్ జరిగింది.

## జీవిత బీమాతో ఆ సమస్యకు చెక్...!




ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఖర్చుల నేపథ్యంలో లోన్ తీసుకోవడం అనేది ప్రతి ఒక్కరికీ సాధారణ విషయంగా మారింది. అయితే లోన్ తీసుకునే సమయంలో తాకట్టు అనేది పెద్ద ప్రహసనంగా మారింది. పర్సనల్ లోన్ తీసుకోవాలంటే డాక్యుమెంటేషన్ సమస్యలతో ఎవరూ ముందుకు రారు. అయితే ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికీ బీమా పాలసీలు ఉంటున్నాయి. అయితే వాటి ద్వారా లోన్ పొందాలంటే మాత్రం కొన్ని బీమా పాలసీలకే ఆ ప్రయోజనం ఉంటుంది. తప్పనిసరిగా పాలసీ లోన్ ఎంపికతో ఉండాలని అవసరమైనప్పుడు పాలసీదారులకు లోన్ యాక్సెస్ చేయడానికి వీలు కల్పించాల్సిందేనని బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ ఇటీవల ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఐఆర్‌డీఏఐ నూతన రూల్స్ గురించి వివరాలను తెలుసుకుందాం. జీవిత బీమా పాలసీలకు సంబంధించిన అన్ని నిబంధనలను ఏకీకృతం చేస్తూ ఒక మాస్టర్ సర్క్యులర్‌లో బీమా నియంత్రణ, అభివృద్ధి అథారిటీ ఆఫ్ ఇండియా పాలసీదారులకు నిబంధనలు, షరతులను సమీక్షించడానికి ఉచిత లుక్ వ్యవధిని 15 రోజుల నుండి 30 రోజులకు పొడిగించినట్లు ప్రకటించింది.

## టాటా గ్రూప్ భారీ ప్లాన్..!




దేశంలో అత్యంత విశ్వసనీయమైన కంపెనీల్లో ఒకటైన టాటా గ్రూప్ కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. సూదుల తయారీ నుంచి విమానాల తయారీ దాకా వెళ్లిన ఈ కంపెనీ.. ఇప్పుడు స్మార్ట్ ఫోన్ రంగంలోకి అడుగుపెట్టబోతోంది. దశాబ్దం క్రితం టాటా గ్రూప్ మొబైల్ నెట్‌వర్క్‌లు, హ్యాండ్‌సెట్‌లను తయారు చేసింది. అయితే ఇప్పుడు స్మార్ట్ ఫోన్ తయారు చేయబోతున్నారు. ఇందుకోసం చైనాకు చెందిన దిగ్గజ మొబైల్ కంపెనీ వివోను కొనుగోలు చేసేందుకు టాటా సన్నాహాలు చేస్తోంది. ఈ డీల్ పూర్తయితే ఈ కంపెనీలో టాటా కంపెనీకి 51 శాతం వాటా ఉంటుంది. తద్వారా విదేశీ కంపెనీ నియంత్రణ అంతా దేశంలోని టాటా గ్రూపుకే వస్తుంది. చైనాలోని కంపెనీలను నియంత్రించేందుకు భారత ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. అందువల్ల చైనాకు చెందిన పెద్ద కంపెనీ వివో కంపెనీలో తన వాటాను విక్రయించడానికి సిద్ధమవుతోంది. అందుకోసం టాటా గ్రూపుతో చర్చలు ప్రారంభించారు. వివి టాటాతో స్మార్ట్‌ఫోన్‌లను తయారు చేసి విక్రయించనుంది. రెండు కంపెనీల మధ్య ప్రాథమిక చర్చలు జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పుడు ఈ కేసు వివో కంపెనీ వాల్యుయేషన్‌పై వచ్చింది. టాటా నుండి వివో కంపెనీని మూల్యాంకనం చేసింది. కానీ Vivoకి దాని కంటే ఎక్కువ మూల్యాంకనం అవసరం. ఈ డీల్‌పై టాటా కంపెనీ ఆసక్తిగా ఉంది. అయితే ఇంకా ఏదీ నిర్ణయించలేదు. ప్రస్తుతం, భారతీయ కంపెనీ వివో మొబైల్‌ను తయారు చేసే పనిని కలిగి ఉంది. అయితే ఇప్పుడు స్మార్ట్ ఫోన్ తయారు చేయబోతున్నారు. ఇందుకోసం చైనాకు చెందిన దిగ్గజ మొబైల్ కంపెనీ వివోను కొనుగోలు చేసేందుకు టాటా సన్నాహాలు చేస్తోంది. ఈ డీల్ పూర్తయితే ఈ కంపెనీలో టాటా కంపెనీకి 51 శాతం వాటా ఉంటుంది. తద్వారా విదేశీ కంపెనీ నియంత్రణ అంతా దేశంలోని టాటా గ్రూపుకే వస్తుంది. చైనాలోని కంపెనీలను నియంత్రించేందుకు భారత ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. అందువల్ల చైనాకు చెందిన పెద్ద కంపెనీ వివో కంపెనీలో తన వాటాను విక్రయించడానికి సిద్ధమవుతోంది. అందుకోసం టాటా గ్రూపుతో చర్చలు ప్రారంభించారు. వివి టాటాతో స్మార్ట్‌ఫోన్‌లను తయారు చేసి విక్రయించనుంది.

## బైజ్యూస్ మరో భారీ దెబ్బ!




ప్రముఖ ఎడ్ టెక్ కంపెనీ 'బైజ్యూస్' కష్టాలు తీరే సంకేతాలు కనుచూపు మేరలో కూడా కనిపించేలా లేవు. ఈ ఎడ్ టెక్ కంపెనీ కొవిడ్ సమయంలో అత్యంత శక్తి వంతంగా ఎదిగింది. కానీ ఇప్పుడు దాని పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఎడ్ టెక్ కంపెనీ ప్రముఖమైన నగరాల్లో తన కార్యాలయాలను ఇప్పటికే మూసివేసింది. నిధుల సేకరణ కోసం ఎదురు చూస్తోంది. కంపెనీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎడ్ టెక్ స్టార్టప్ బైజూస్ సంక్షోభం ముగిసే సూచనలు కనిపించడం లేదు. డబ్బు లేకపోవడంతో ఉద్యోగులకు జీతాలు చెల్లించేందుకు తర్జన భర్జన పడుతోంది. ఇందులో పెద్ద మొత్తంలో వేతనాలు ఉన్న వారిని కంపెనీ తొలగించింది. బైజు రవీంద్రన్ నికర విలువ సున్నాగా మారింది. ఫోర్బ్స్ బిలియనీర్ ఇండెక్స్ 2024 ప్రకారం, సంవత్సరం క్రితం బైజు రవీంద్రన్ నికర విలువ ?17,545 కోట్లు ($2.1 బిలియన్). నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)కు ఇప్పటికే ఉన్న వాటాదారులు, వారి వాటాలపై యథాతథ స్థితిని కొనసాగించాలని ఎడ్ టెక్ మేజర్ బైజూస్ ను ఆదేశించింది. సమస్యాత్మకమైన ఎడ్ టెక్ $ 200 మిలియన్లతో ముందుకు సాగలేదని దీని అర్థం. ఎన్‌సీఎల్‌టీ ఆర్డర్ ప్రకారం.. ఇప్పుడు అది తనకు రెండో సారి హక్కుగా వచ్చే డబ్బును కూడా ఉపయోగించుకునేందుకు అనుమతి లేదు. రెండో హక్కుల నుండి పొందిన డబ్బు ప్రత్యేక ఖాతాలో ఉంచబడుతుంది, బైజూకు రెండో సారి హక్కుగా రావాల్సిన డబ్బుకు సంబంధించి గడువు మే 13 నుంచి జూన్ 13వ తేదీ వరకు ముగుస్తుంది.

## తగ్గిన వెండి ధరలు..



బంగారం ధరలు నిన్న పెరగగా ఈరోజు స్థిరంగా కొనసాగాయి. వెండి ధరలు మాత్రం స్వల్పంగా తగ్గింది. దేశీయంగా సోమవారం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే? బులియన్ మార్కెట్ ప్రకారం.. జూన్ 17న ఓవరాల్ గా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,500గా నమోదైంది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాములకు రూ. 72,550 గా ఉంది. జూన్ 16న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 66,500తో విక్రయించారు. 10 గ్రాముల బంగారం ధర ఆదివారంతో పోలిస్తే సోమవారం ధరల్లో ఎటువంటి మార్పులు లేవు. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,650 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ. 72,700గా నమోదైంది. ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 66,650 కొనసాగుతోంది. 24 క్యారెట్లు రూ. 72,550 పలుకుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 67,050 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ. 73,150తో విక్రయిస్తున్నారు. బెంగుళూరులో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 66,650 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ. 72,550తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 66,650తో విక్రయిస్తున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ. 72,550తో విక్రయిస్తున్నారు. బంగారం ధరలు స్థిరంగా ఉన్నా.. వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. సోమవారం ఓవరాల్ గా కిలో వెండి రూ. 90,900గా నమోదైంది. ఆదివారంతో పోలిస్తే సోమవారం రూ. 100 తగ్గింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం న్యూ ఢిల్లీలో కిలో వెండి రూ. 90,900గా ఉంది. ముంబైలో రూ. 90,900, చెన్నైలో రూ. 95,500 బెంగుళూరులో 91,200, హైదరాబాద్ లో రూ. 95,500 తో విక్రయిస్తున్నారు. 24 క్యారెట్ల గోల్డ్ రూ. 72,700గా నమోదైంది. ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 66,650 కొనసాగుతోంది. 24 క్యారెట్లు రూ. 72,550 పలుకుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 67,050 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ. 73,150తో విక్రయిస్తున్నారు. బెంగుళూరులో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 66,650 పలుకుతోంది.

# డ్యూటీకి రాకుండా మస్టర్ పడితే వేటే... సింగరేణి సీఎండీ బలరామ్



హైదరాబాద్ : సింగరేణిలో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించిన సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్ బలరామ్ ఇప్పుడు కంపెనీలో పని సంస్కృతిని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో ఉద్యోగులు, అధికారుల సమయ పాలనపై ప్రత్యేక దృష్టి సారించారు. గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు డ్యూటీలకు రాకున్నా కూడా మస్టర్ పడుతున్నట్లు.. మరి కొందరు మస్టర్ పడి బయటకు వెళ్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఆయన తీవ్రంగా స్పందించారు. అలాగే భూగర్భ గనుల్లో పని ప్రదేశాలను సంబంధిత అధికారులు రోజూ తనిఖీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. సింగరేణిలో ఉద్యోగులు, అధికారులంతా కూడా ఇకపై రోజూ తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని.. దీనిపై ఆయా ఏరియా జీఎంలు, విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భోజన విరామం పూర్తయిన తర్వాత నిర్ణీత సమయంలో మళ్లీ సీట్లలో కూర్చొని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లంచ్ బ్రేక్‌లో చాలా మంది మూడు గంటల పాటు విరామం తీసుకోవడం ద్వారా తమ పనులు/ ఫైళ్లు పెండింగ్‌లో ఉంటున్నాయని పలువురు సీఎండీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన సెక్యూరిటీ విభాగం ద్వారా నివేదికలు తెప్పించుకున్నారు. గతంలో సింగరేణి ఆస్పత్రులలో, డిస్పెన్సరీలలో వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు రాకపోతే మెమోలు జారీ చేసిన ఆయన ఇప్పుడు సమయ పాలనను పాటించని వారిపైనా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

సింగరేణిలోని ప్రతి ఉద్యోగి, అధికారి కచ్చితమైన సమయపాలన పాటించాలని, డ్యూటీలో చేరిన తర్వాత బయటకు వెళ్ళటం గాని, పని చేయకుండా కూర్చోవడం గాని చేయకూడదన్నారు. ఈ విషయంలో ఎంతటి పెద్ద వారైనా, పలుకుబడి ఉన్నవారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటలు పనిచేస్తున్నారని.. వారికి సంబంధించిన సంక్షేమం, ఇతరత్రా పనులను నిర్వర్తించే ఉద్యోగులు, అధికారులు మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులలో కొందరు ఏదో ఒక కారణం చూపి , తాము పనిచేసే కార్యాలయాలను వదిలి వరండాల్లో తిరగడం, బయటికి వెళ్లడం, కబుర్లతో కాలక్షేపం చేస్తే సంబంధిత విభాగాధిపతులపై చర్యలు ఉంటాయన్నారు. దీనిపై నిఘా విభాగం నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోకి అడుగులు పెడుతోందని.. కంపెనీ ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని.. ఇందులో ఉద్యోగులు, అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అత్యవసరమన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ రంగంతో పోటీ పడుతున్న మన సంస్థ మనుగడ సాగాలంటే పని గంటలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఒక క్రమశిక్షణ గల సంస్థగా సింగరేణిని రూపుదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎక్కువ మంది కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సంస్థ పట్ల అభిమానంతో, వేరెవరో చెప్పే అవసరం లేకుండానే తమకు ఇచ్చిన పనిని అంకిత భావంతో పూర్తి చేస్తున్నారని, డ్యూటీ సమయం మొత్తం పని చేస్తున్నారని, అటువంటి వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కానీ కొందరు విధులకు గైర్హాజరవుతూ, మస్టర్ పడికూడ బయటకు వెళ్లడం లేదా డ్యూటీలో ఉండి కూడా పనిచేయకుండా ఉంటున్నారని, ఇలాంటి వారి వల్ల ఇతరులు కూడా పాడైపోయే అవకాశం ఉందనీ హెచ్చరించారు. పని సంస్కృతిని దెబ్బతీస్తే యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటుందని.. అవసరమైతే క్రమశిక్షణ లేని ఉద్యోగులను విధుల నుంచి తొలగించడానికి వెనకాడబోమన్నారు.

# అధునాతన సాంకేతిక కేంద్రాలుగా ఐటిఐలు

## - రూ. 2,324.21 కోట్లతో ఐటిఐల ఆధునీకరణ

## - నేడు మల్లేపల్లి ఐటీఐలో ఎటిసిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన

హైదరాబాద్: ఆధునిక పరిశ్రమల (ఇండస్ట్రీ 4.0) అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఎటిసి) మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఐటిఐలను ఎటిసిలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని 65 ఐటిఐలనుఎటిసిలుగా అప్‌గ్రేడ్ చేసేందుకురాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టిటిఎల్)తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం (ఎంవొయు) కుదుర్చుకుంది. ఎటిసిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటలకు మల్లేపల్లి ఐటిఐలో శంకుస్థాపన చేయనున్నారు. ఐటిసిలకు సంబంధించిన ముఖ్య అంశాలు..



- 65 ఐటీఐలను ఎటిసిలుగా అప్‌గ్రేడ్ చేస్తారు.
- ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఎటిసిల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు.
- శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టిటిఎల్ నియమిస్తుంది.
- ఎటిసిల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప కాలిక (షార్ట్ టర్మ్) కోర్సుల్లో శిక్షణ అందిస్తారు.
- గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటిఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఎటిసిలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందుతారు.
- ఐటీఐలను ఎటిసిలుగా మార్చే ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 2,324.21 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 307.96 కోట్లు (13.26 శాతం) కాగా టిటిఎల్ వాటా రూ. 2016.25 కోట్లు (86.74) - ఎటిసిలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయి. అలాగే ఈ ఎటిసిలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి.
- ఎటిసిల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి టిటిఎల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. - ఎటిసిలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందజేస్తాయి.

# 'విద్యుత్ కొనుగోలుతో రూ.2 వేల కోట్లు అదనపు భారం'

హైదరాబాద్: బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చేయడంతో రూ. 2 వేల కోట్లు అదనపు భారం తెలంగాణపై పడిందని విద్యుత్ అధికారి రఘు తెలిపారు. బిఆర్ఎకె భవన్‌లో భద్రాద్రి, యదాద్రి విద్యుత్ ప్లాంట్లు, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లపై జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్ విచారణ జరుపుతోంది. కమిషన్‌కు విద్యుత్ అధికారి రఘు వివరాలు అందించారు. కమిషన్ కార్యాలయానికి టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం కూడా వచ్చారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంఒయు చేసుకుందని, ఛత్తీస్‌గఢ్ డిస్కంలతో అప్పటి తెలంగాణ ప్రభుత్వం డిస్కంలు పిపిఎ చేసుకున్నాయని, ఛత్తీస్‌గఢ్‌తో చేసుకున్న పిపిఎలకు ఇంతవరకు ఆమోదం లభించలేదని రఘు పేర్కొన్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను నామినేషన్ పద్ధతిలో బిహెచ్ఎల్‌కు అప్పగించారని, కాంపిటేటివ్ బిడ్డింగ్ వెళ్తే ఆలస్యం అవుతుందని, నామినేషన్ పద్ధతిలో బిహెచ్ఇఎల్‌కు ఇచ్చారని, భద్రాద్రి పవర్‌ప్లాంట్‌లో ఇప్పటికే చాలా సమస్యలు వస్తున్నాయని, భద్రాద్రి



పవర్ ప్లాంట్‌లో నాణ్యత లేని యంత్రాలు ఉపయోగించారని, భద్రాద్రి పవర్‌ప్లాంట్‌ను గోదావరి ఒడ్డున నిర్మించడంతో గోదావరి వరదలు వచ్చి ప్రతీసారి ప్లాంట్ మునిగిపోతుందన్నారు. సాంకేతిక పరమైన అంశాలు దృష్టిలో పెట్టకోకుండా భద్రాద్రి పవర్ ప్లాంట్ పెట్టారన్నారు. బొగ్గు గనులకు 280 కిలో మీటర్ల దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారని, బొగ్గు గనులకు దూరంగా పెట్టడంతో రవాణా ఛార్జీలు పెరుగుతాయన్నారు.

# రానురానంటున్న రాహుల్

న్యూఢిల్లీ : 18వ లోక్‌సభలో ప్రతిపక్ష నేత ఎవరవుతారు?అనేది ఇప్పటికీ తేలని అంశం అయిం ది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈసారి లోక్‌సభలో ఈ బాధ్యత స్వీకరిస్తారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ భే టీలో ఆయన ఈ కీలక స్థానం స్వీకరించాలని తీ ర్మానం కూడా వెలువరించింది. అయితే దీనిపై తన నిర్ణయం ప్రకటించకుండా ఉన్న రాహుల్ ఈ పదవికి దూరంగానే ఉంటారని ఆయన సన్నిహితులు తెలియచేస్తున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో పార్టీ ఘోరపరాజయం, ప్రత్యేకించి యుపి లో తుడిచిపెట్టుకుపోవడం వంటి పరిణామాలతో రాహుల్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు కూడా స్వీకరించలేదు. అప్పటి నుంచి ఏ పదవి తీసుకోకుండా ఉంటూ వస్తున్నారు. ఈ సారి లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్, మిత్రపక్షాల బలం పెరిగింది. బలీయ ప్రతిపక్షం అవతరించింది. అయితే ఈసారి కూడా రాహుల్ పదవికి దూరంగా ఉండాలనే భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాహుల్ ఈ బాధ్యతలు తీసుకోకపోతే ఈ పగ్గాలు ఎవరికి ఇస్తారు? అనేది చర్చకు దారితీసింది. ఈ క్రమంలో కుమారీ సెల్జా, గౌరవ్ గొగోయ్, మనీష్ తివారీల పేర్లు పరిశీలనకు ఉన్నాయని వెల్లడైంది. ఇప్పుడు సభ బలాబలాల నేపథ్యంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రావడం అనేది దశాబ్దం తరువాతి పరిణామం అవుతుంది. కాంగ్రెస్ సొంతంగా 99 స్థానాలు పొందింది. ప్రతిపక్ష వరుసలో అత్యధిక స్థానాల పార్టీగా అవతరించింది. లోక్‌సభ సమావేశాల ఆరంభానికి ముందే ప్రతిపక్ష నేత ఎంపిక జరగాల్సి ఉంటుంది. ఇప్పటికీ ఈ బాధ్యతలు తీసుకోవాలని రాహుల్‌పై సొంతపార్టీనుంచే కాకుండా మిత్రపక్షాలైన డిఎంకె, శివసేన యుబిటి , శరద్ పవార్ ఎన్‌సిపి నుంచి కూడా ఒత్తిడి వంటి అభ్యర్థనలు వెలువడుతున్నాయి.



అయితే రాహుల్ దీని పట్ల నిరాసక్తతో ఉన్నట్లు తేలింది. రాబోయే రెండు మూడు నెలల్లో కీలక రాజకీయ పరిణామాలు జరుగుతాయని, అప్పటివరకూ పదవికి దూరంగా ఉంటూ, పార్టీ పటిష్ట బాధ్యతలకు పరిమితం కావాలనేదే ఆయన ఆలోచన అని వెల్లడైంది. రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్ర దశల వారిగా ప్రజల నుంచి ఆదరణకు దారితీసింది. ప్రతిపక్ష నేత హోదా వల్ల కేబినెట్ ర్యాంక్ వస్తుంది. ఇండియా కూటమి పూర్తి సమన్వయానికి దీని వల్ల వీలేర్పడుతుంది. లుకలుకలు సంతరించుకుని ఉన్న బిజెపిని , మోడీని ఎదుర్కొనేందుకు రాహుల్ అయితేనే ధీటుగా ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# అణు కుంపటి

స్టాక్‌హోమ్: యుద్ధపు టంచుల ప్రపంచంలో తొమ్మిది అణ్వాయుధ దేశాలు తమ అణుపాటవాన్ని మరింత పెంచుకుంటున్నాయి. అమెరికా, రష్యా, చై నా, ఇండియా, ఫ్రాన్స్, పాకిస్థాన్, ఉత్తరకొరియా, ఇజ్రాయెల్ , బ్రిటన్ 2023లో తమ అణ్వాయుధాలను మరింతగా ఆధునీకరించుకోవడంతో పాటు , తమ దేశ రక్షణ ధర్మంలో భాగంగా అత్యంత అధునాత అణ్వాయుధ వ్య వస్థలను సంతరించుకున్నాయని అంతర్జాతీయ మేధో సంస్థ స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రిసర్చ్ ఇనిస్టూట్ (సిప్రి) సోమవారం వెలువరించిన తమ తాజా నివేదికలో తెలిపింది. ఒకవైపు చల్లారని రీతిలో ఉన్న సంఘర్షణలు ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయి యుద్ధాలకు దారితీస్తున్న దశలోనే పోటాపోటీగా పలుదేశాలు అణ్వాయుధ పాటవం సంతరించుకోవడం, ఆ త్మరక్షణ పేరిట ఈ శక్తిని ఇనుమడింపచేసుకోవడం కీలక అంశమైంది. ఈ సంస్థ విశ్లేషణ ప్రకారం అమెరికా వద్ద 5044 , తరువాతి స్థానంలో రష్యా వద్ద 5580, బ్రిటన్ వద్ద 225, ఫ్రాన్స్ వద్ద 290, చైనా వద్ద 500, భారత్ వద్ద 172, పాకిస్థాన్ వద్ద 170, ఉత్తరకొరియా వద్ద 50, ఇజ్రాయెల్ వద్ద 90 వరకూ అణ్వస్త్రాలు ఉన్నట్లు వెల్లడైంది. గడిచిన ఏడాది చైనా అణ్వస్త్రాల సంఖ్య ఇంతకు ముందు 410 కాగా ఇవి ఇప్పుడు 500కు చేరాయి. ఈ క్రమంలో మరింతగా చైనా తన బలం పెంచుకొంటోంది. మొత్తం మీద 2100 అణ్వాయుధ వ్యవస్థలు సర్వంసిద్ధంగా మోహరించుకుని ఉన్నాయి. వీటిలో అత్యధికం రష్యా, అమెరికాకు చెందినవే. చైనా కూడా తన అణ్వాయుధాలను ఎప్పుడంటే అప్పుడు రంగంలోకి దించడానికి సిద్ధం చేసుకుంది. ఈ




ఏడాది జనవరి నాటికి లెక్కలు చూసుకుంటే దాదాపుగా 12, 121 వరకూ అణ్వస్త్రాలు తయారు అయి ఉన్నాయి. వీటిలో దాదాపు 10వే ల వరకూ సైనిక గిడ్డంగులలో వాడకానికి సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. వీటిలో అనేకం మిస్సైల్స్, విమానాలకు అనుసంధానం అయి ఉన్నాయి. ఇండియా, పాకిస్థాన్, ఉత్తరకొరియాలు కూడా తమ అణ్వాయుధ సా మర్థ్యం పెంచుకునేందుకు సాధనాసంపత్తిని సమకూర్చుకున్నాయి.

## తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు..!

# పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్..!

హైదరాబాద్: తెలంగాణలో రాగల ఐదురోజులు పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ప్రస్తుతం సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో కోస్తాంధ్రను ఆనుకొని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆవర్తనం ఉందని.. అలాగే సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో రాయలసీమ, పరిసర ప్రాంతాల్లో ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. గోవా నుంచి దక్షిణ కోస్తాంధ్ర వరకు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో తూర్పు-పడమర ద్రోణి బలహీనపడిందని పేర్కొంది. ఈ క్రమంలో రాగల ఐదురోజుల పాటు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే పలుచోట్ల 40-50 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు,



గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశాలుంటాయని వాతావరణ విభాగం తెలిపింది. ఈ నెల 22 వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# కొండపై కారును రివర్స్ తీస్తూ.. లోయలో పడి యువతి మృతి

ముంబై: మహారాష్ట్ర దారుణ ఘటన చోటుచేసుకున్నది. ఓ అమ్మాయి కారు డ్రైవింగ్ నేర్చుకునేందుకు వెళ్లి.. ప్రాణాలను కోల్పోయింది. ఔరంగాబాద్ వద్ద ఉన్న సులీబంజన్ హిల్స్ పై కారును రివర్స్ తీయడం నేర్చుకుంటున్న ఆమె.. నేరుగా వెళ్లి లోయలో పడింది. ఈ ప్రమాదంలో 23 ఏళ్ల శ్వేతా దీపక్ సుర్వేజ్ మృతిచెందింది. అయితే తన ఫ్రెండ్ 25 ఏళ్ల సూర్ సంజూ మూలేతో కలిసి ఆమె ఆ హిల్స్‌కు వెళ్లింది. అక్కడ కారు డ్రైవింగ్ నేర్చుకుంటున్న సమయంలో ఆమె ఫ్రెండ్ వీడియో తీశాడు. నెమ్మదిగా రివర్స్ తీయాలంటూ ఆ అబ్బాయి చెబుతున్న సమయంలో శ్వేత కారును రివర్స్ చేసింది. లోయకు 50 మీటర్ల దూరంలోనే ఆమె కారును రివర్స్ తీసింది. కానీ వెనక్కి వెళ్తున్న కొద్దీ ఆమె కారు వేగాన్ని పెంచింది. స్లో చేయాలని ఫ్రెండ్ చెబుతున్నా ఆమె కారు వేగాన్ని నియంత్రించలేకపోయింది. క్లచ్ క్లచ్ అంటూ



ఆమె ఫ్రెండ్ అరిచాడు. కారును ఆపేందుకు ఫ్రెండ్ పరుగెత్తినా.. వేగంగా రివర్స్ తీయడంతో ఆ కారు వెళ్లి లోయలో పడింది. ఈ ఘటన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జరిగింది. సుమారు 300 ఫీట్ల లోతులోకి కారు పడిపోయింది.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com